


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 20 నవంబర్ 2023 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 29
| పేజీలు 8+12 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



# ప్రపంచ కప్ ఆస్ట్రేలియాదే

- భారత్ ఆశలకు గండి
- ఆరు వికెట్లతో ఆసీస్ విజయం
- బుషేన్ జోడీగా ఆసీస్‌ను గెలిపించిన హెడ్
- 137 పరుగులతో రాణించిన హెడ్
- అర్ధ శతకం స్కోర్ చేసిన బుషేన్
- కొంప ముంచిన రోహిత్ దూకుడు
- టీమిండియా 240 ఆలౌట్
- ఆసీస్ ముందు ఈజీ టార్గెట్

6 లో



ఎదురులేని ఆటతో వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్ ఫైనల్ చేరిన టీమిండియా అసలు సిసలు సమరంలో మాత్రం తడబడింది. మూడవ పర్యాయం ప్రపంచ కప్ గెలవాలన్న భారత్ ఆశలకు గండి పడింది. ఫైనల్ పోరులో ఆస్ట్రేలియా జట్టు ఇంకా ఏడు ఓవర్లు మిగిలి ఉండగానే ఆరు వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించి ఆరవ సారి ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. 241 పరుగుల లక్ష్యంతో తమ ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన ఆస్ట్రేలియా ఏడు ఓవర్లలో 41 పరుగుల స్కోర్ లోపు మూడు వికెట్లు కోల్పోయింది. డేవిడ్ వార్నర్ 7, మిచెల్ మార్ష్ 15, స్టీవ్ స్మిత్ 4 పరుగులకు అవుటయ్యారు. ఆ స్థితిలో ఓపెనర్ ట్రావిస్ హెడ్, ఐదవ నంబర్ బ్యాట్స్‌మన్ మార్నస్ లబుషేన్ తమ జట్టు ఇన్నింగ్స్‌ను పునర్నిర్మించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# ద్రోహులతో జరభద్రం

## తెలంగాణ సమాజానికి కాంగ్రెస్ వాళ్లు శనిలాంటోళ్లు



3 లో

- ఆ పార్టీ వస్తే అంతా ఉల్టా
- ఆ పార్టీతో ఆగమైతం- అధోగతిపాలయితం
- లంచాల రాజ్యం- దళారుల బోజ్యమే
- రైతుబంధుపై ఈర్ష్య ఎందుకో
- దొడ్డిదారిన అధికారం కోసం తహతహ
- వాళ్లను శంకరగిరి మాన్యాలు పట్టించండి
- 24 గంటల విద్యుత్‌పై వెటకారమా
- రేవంత్ రెడ్డివి లఫంగి మాటలు
- ప్రజా ఆశీర్వాద సభలలో ముఖ్యమంత్రి కేసీఆర్

## అంతా ఇంతే!




తెలంగాణకా, మన పార్టీకా సార్



# అమల్లోకి ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టం

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ చట్టం అమలుతో భూ యజమాని హక్కులకు ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆదివారం పలు అంశాలు వెల్లడించారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టం అమలుతో భూమి హక్కుల చట్టం సమూలంగా మారనుందని అన్నారు. వివిధ రకాల భూ రికార్డుల స్థానంలో ఇక ఒకే ఒక టైటిల్ రిజిస్టర్ ఉంటుందని అన్నారు. ఒకసారి యజమానికి టైటిల్ ఇస్తే దానికి ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన భూమి హక్కుకు ఇబ్బంది వస్తే ఇన్సూరెన్స్ సదుపాయం కూడా వర్తింపజేస్తుందని అన్నారు. భూముల చిట్టాలను తిరగరాసేలా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిందని అన్నారు.

**దిగ్విజయంగా సామాజిక సాధికార యాత్ర :** అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యం గా చేపట్టిన సామాజిక సాధికార యాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు బ్రహ్మరథం పట్టారని బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని అన్నారు. సామాజిక సాధికార నినాదం దద్దరిల్లిందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఉత్సాహంతో కదం తొక్కారని అన్నారు.

**లోకేష్, భువనేశ్వరిలు ఏమయ్యారు? :** చంద్రబాబుకు అనారోగ్యం – బెయిల్ షరతులు సరే-- పార్టీలో లోకేష్ – భువనేశ్వరి అందరూ ఏమయ్యారని విజయసాయి రెడ్డి ప్రశ్నించారు. ఇక టీడీపీ పనైపోయిందని నిర్ధారణకు వచ్చారా, తెలంగాణ తరహాలోనే టీడీపీ జెండా ఆంధ్రాలో కూడా పీకేశారా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయని అన్నారు. అలాగే టీడీపీ భారమంతా పురందేశ్వరిపైనే పెట్టినట్లున్నారని అన్నారు. ఆమె సొంత పార్టీ బీజేపీని ముంచడంలో దిట్ట కావచ్చేమో కానీ బావ పార్టీ టీడీపీని బతికించడంలో ఎంతమాత్రమూ కాదని అన్నారు.



# మోడీ వర్సెస్ గెహ్లాట్ పోరు



● ఎవరికి లాభం? ● రాజస్థాన్‌లో కాంగ్రెస్, బీజేపీ హెూరాహెూరీ ● అధికారం కైవసానికి బీజేపీ గట్టి ప్రయత్నం ● ఒపీనియన్ పోల్స్‌తో డిఫెన్స్‌లో కాంగ్రెస్

జైపూర్ : రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో మరొక సారి గెలిచి అధికారం నిలబెట్టుకోవాలని భావిస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రధాని నరేంద్ర మోడీ రూపంలో గట్టి పోరు ఎదురవుతోంది. రాష్ట్రంలో ప్రతి ఐదు సంవత్సరాలకు అధికార మార్పిడి చేసే సంప్రదాయం ఉండడంతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ (బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే బరిలోకి దిగి ప్రధాని మోడీనే ప్రధానంగా పరిగణిస్తోంది. రాజస్థాన్ అసెంబ్లీ పోరులో ఏడు గ్యారంటీలతో దిగిన కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా సంక్షేమాన్నే నమ్ముకుంది. కానీ, వాటిని కౌంటర్ చేసేందుకు కేంద్రంలో తమ పాలనను బీజేపీ గుర్తు చేస్తోంది. ఇందులో భాగంగా అశోక్ గెహ్లాట్ వర్సెస్ ప్రధాని మోడీ అన్నట్లుగా వాతావరణాన్ని మార్చేస్తోంది. బీజేపీకి సీఎం అభ్యర్థి లేకపోవడంతో ప్రధాని మోడీ అంతా తానే అన్నట్లుగా ప్రచారం చేస్తున్నారు. అంతే కాదు. అశోక్ గెహ్లాట్‌నే ఎక్కువగా టార్గెట్ చేస్తున్నారు. తద్వారా గెహ్లాట్‌కు, తనకు మధ్య పోరు అన్నట్లుగా మోడీ ప్రచారం చేస్తున్నారు. జాదూగర్ పేరుతో అశోక్ గెహ్లాట్‌ను పదే పదే టార్గెట్ చేస్తున్న ప్రధాని మోడీ రాజస్థాన్ ఎన్నికల్లో తనను చూసి బీజేపీకి ఓటు వేయాలని కోరు తున్నారు. దీనితో బీజేపీ నేతలు కూడా ప్రధాని మోడీ ప్రచారాలను ఎక్కు వగా జనంలోకి తీసుకువెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాగే బీజేపీ సోషల్ మీడియా కూడా ప్రధాని మోడీ వ్యాఖ్యలను ఎక్కువగా హైలైట్ చేస్తోంది. అసలే రాజస్థాన్‌లో ఒపీనియన్ పోల్స్‌లోనూ ఈసారి బీజేపీకి మొగ్గు ఉండవచ్చన్న అంచనాలతో కాంగ్రెస్ డిఫెన్స్‌లో పడుతోంది. ఇదే అదనుగా బీజేపీ తమ ప్రచారాన్ని ముమ్మరం చేస్తోంది. తాజాగా అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్ మధ్య వైరాన్ని ప్రధాని మోడీ పదే పదే ప్రస్తావిస్తు న్నారు. పైకి వారిద్దరూ ఒకటే అన్నట్లుగా కనిపిస్తున్నా వారు ఒకరినొకరు రనౌట్ చేసుకునే బ్యాట్స్‌మెన్ అని వ్యాఖ్యానిస్తున్నారు. తద్వారా వరల్డ్ కప్ సీజన్‌లో ఓటర్లను ఆకట్టుకునేదుకు మోడీ ప్రయత్నిస్తున్నారు.

## కాంగ్రెస్ అంటే అవినీతి, బంధుప్రీతి : ప్రధాని మోడీ



జైపూర్ : రాజస్థాన్‌లో అశోక్ గెహ్లాట్ సారధ్యంలోని కాంగ్రెస్ సర్కార్ ప్రజలను లూటీ చేస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరలు బీజేపీ పాలిత రాష్ట్రాలతో పోలిస్తే రాజస్థాన్‌లో అధికంగా ఉన్నాయని మోడీ ఆరోపించారు. ఝుంఝునులో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రసంగించిన ప్రధాని మోడీ కాంగ్రెస్ పాలనపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు ధోరణి మాత్రమే ఉంటుందని మోడీ ఆరోపించారు. ఈ విధానంతో కాంగ్రెస్ దేశానికి తీవ్ర నష్టం కలిగించిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలలో తమ ఎమ్మెల్యేలు, పార్టీ అభ్యర్థులు ప్రజలకు ఏమాత్రం మేలు చేయలేదని సీఎం గెహ్లాట్ స్వయంగా అంగీకరించారని మోడీ తెలిపారు. రాజస్థాన్‌లో జాదూగర్, బాజీగర్ గేమ్ కొనసాగుతోందని మోడీ దుయ్యబట్టారు. ప్రజల సొమ్ము దోచుకోవడంలో కాంగ్రెస్ నేతలు బిజీగా ఉన్నారని, రాష్ట్రాన్ని దోచుకున్న కాంగ్రెస్ మళ్లీ గద్దె ఎక్కే పరిస్థితి లేదని ఆయన అన్నారు. తాము అధికారంలోకి వస్తే కాంగ్రెస్ అవినీతి జట్టును తరిమికొడతామని మోడీ హామీ ఇచ్చారు. ఇక ఈ నెల 25న రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుండగా డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

# ఎన్నికల్లో స్థానిక సంస్థల ప్రతినిధులు సత్తా చూపాలి



**ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మీడియా కమిటీ చైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి**

రాజమహేంద్రవరం, సూర్య బ్యూరో ప్రతినిధి : స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తమ సత్తా చూపి ఓడించడం తథ్యమని రాజ్యసభ మాజీ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మీడియా కమిటీ చైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాజమహేంద్రవరం హోటల్ జగదీశ్వరి హాలులో స్థానిక ప్రభుత్వాల సాధికారతపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా విచ్చేసిన డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ప్రసంగిస్తూ ఐదు వేల సంవత్సరాల క్రితం నుండి కొనసాగుతున్న గ్రామీణ పంచాయతీ వ్యవస్థను నేటి వైసీపీ ప్రభుత్వం నిర్జీవంగా మార్చిందన్నారు. పంచాయతీ సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చిందన్నారు. ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నికైన సర్పంచులకు నిధులు, విధులు, అధికారాలు కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. 14, 15వ కేంద్ర ఆర్థిక సంఘం నిధులను దారి మళ్ళించడం క్షమించరాని నేరమని వివరించారు. వాలంటీర్లు గ్రామ, వార్డు సచివాలయల సమాంతర వ్యవస్థల ద్వారా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యంకు మంగళం నేటి వైసీపీ ప్రభుత్వం పలికిందన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ సర్పంచులకు సచివాలయాలలో స్థానం లేదని వాలంటీర్లు వైసీపీ కార్యకర్తలుగా వ్యవహరించడం వలన స్థానిక సంస్థల ప్రతినిధులకు విలువ లేకుండా పోతుందన్నారు. గ్రామపంచాయతీలు నేడు పారిశుద్ధ్య కార్యక్రమాలను అమలు చేయలేని దీన దుస్థితి లో వున్నాయన్నారు. 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించినా స్వయం ప్రతిపత్తి గల ప్రభుత్వాలుగా కొనసాగనీయడం లేదన్నారు. గ్రామ స్వరాజ్య సాధన కోసం మరో స్వాతంత్ర ఉద్యమం రాజకీయాలకు అతీతంగా నిర్వహించాలన్నారు. సర్పంచ్ ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిలకలపూడి పాపారావు ప్రసంగిస్తూ గ్రీన్ అంబాసిడర్ల జీతాలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం మానివేసి పంచాయతీలపై భారం మోపుతుందన్నారు. సచివాలయాల ద్వారా వచ్చే ఆదాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటూ వాటి నిర్వహణ వ్యయాలను పంచాయతీలపై మోపడం దారుణం అన్నారు 3.6 కోట్ల గ్రామీణ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానిక సంస్థల ప్రతినిధులను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముప్పాళ్ళ సుబ్బారావు ప్రసంగిస్తూ ప్రజాస్వామ్య భావాలను పౌర హక్కులను కాలరాస్తూ పరిపాలించడం శోచనీయమన్నారు. రాజ్యాంగ లోని 11వ షెడ్యూల్లో పేర్కొన్న 29 అంశాలను పంచాయతీరాజ్ సంస్థలకు వెంటనే బదలాయించాలని డిమాండ్ చేశారు. మౌలిక వసతులు లేక గ్రామీణ వ్యవస్థ కునారులు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాజమండ్ర ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ, సిపిఐ జాతీయ సమితి సభ్యులు తాటి పాకమధు, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమారి, నగర కార్యదర్శి మురళీధర్, సర్పంచల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కరుటూరి నరేంద్ర తదితరులు ప్రసంగించారు.

# లోకేశ్, భువనేశ్వరిపై నువ్వా విమర్శలు చేసేది?

● జగన్ దోపిడీలో విజయసాయి పాత్ర అందరికీ తెలుసు ● విజయసాయిపై రామ్మోహన్ నాయుడు ఆగ్రహం



శ్రీకాకుళం, సూర్య బ్యూరో ప్రతినిధి : వైసీపీలో విజయసాయిరెడ్డి స్థానం కనుమరుగవుతోందని, దాన్ని భర్తీ చేసుకునేందుకు ఇష్టారీతిన నోరు పారేసుకుంటున్నారని టీడీపీ ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు విమర్శించారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి దోచుకున్న అక్రమ సొమ్ములో నీ పాత్ర ఏంటో అందరికీ తెలుసు విజయసాయిరెడ్డి అని స్పష్టం చేశారు. విధానపరమైన విమర్శలు చేయడం రాని మీరు, రాజ్యసభ సభ్యులుగా ఉండి వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఉత్తరాంధ్రలో భూ కబ్జాల భాగోతం నుండి ఢిల్లీ లిక్కర్ స్కాం వరకూ నీ వాటా ఎంతో తెలుసు. చంద్రబాబు నాయుడును కలిసేందుకు ఆయన అనుమతి కోసం పిల్లిలా తిరిగిన నువ్వు విమర్శిస్తావా? లోకేశ్, భువనేశ్వరిపై విమర్శలు చేసే అర్హత నీకు లేదు. లోకేశ్, భువనేశ్వరి చేపట్టే సేవా కార్యక్రమాల్లో ఒక్క శాతమైనా నువ్వు చేయగలవా? కార్యకర్తల కుటుంబాలను ఆదుకున్న గొప్ప మనసున్న వ్యక్తి లోకేశ్ అయితే, తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ విపత్తు ఉన్నా సేవా కార్యక్రమాలు నిర్వహించే మాతృమూర్తి భువనేశ్వరి. విశాఖ నడిబొడ్డునున్న రూ.2 వేల కోట్ల విలువైన దసపల్లా భూముల్ని బినామీలతో దోచుకున్నావు. 108 అంబులెన్సుల కొనుగోళ్లలో అల్లుడితో కలిసి రూ.307 కోట్ల ప్రజల సొమ్ము దిగమింగావు. కేసుల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు, పార్టీని తాకట్టు పెట్టుకున్న మీరా టీడీపీ గురించి మాట్లాడేది? అక్రమాస్తుల కేసులో ఏ1 జగన్ రెడ్డితో పాటు ఏ2గా ఉన్న నువ్వు అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ, తప్పుదారి పట్టిస్తూ పదేళ్లుగా బెయిల్ పై ఊగిసలాడే నువ్వా చంద్రబాబు కుటుంబాన్ని విమర్శించేది! షరతులతో బెయిల్ పై ఉన్న నువ్వు అనేక ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నావు. ఉత్తరాంధ్ర వైసీపీ నేతలు తంతే ప్రకాశం జిల్లాలో పడ్డావ్. అక్కడి వాసులు తంతే రేవు ఎక్కడ పడతావు తెలీదు. గజదొంగల ముఠాకు మేస్త్రీగా ఉన్న నువ్వు ఏపీలో పుట్టడం ప్రజల దౌర్భాగ్యం. నీ స్థానం, నీ గమ్యం ఎప్పటికైనా కటకటాలే. ఢిల్లీలో కాళ్లు పట్టుకుంటావ్. ఏపీలో దాంభికాలు పలుకుతావ్..ఇదీ నీ చరిత్ర! ప్రజలు ఇచ్చిన గౌరవ స్థానాన్ని వారికి మంచిచేయడానికి ఉపయోగించుకో. లేదంటే ప్రజల్లో నీ మనుగడ కష్టం అని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.

# ఎన్నికల సమయంలో జగనన్న దోపిడీ గ్యారెంటీ స్కీమ్



**టీడీపీ జాతీయ అధికారప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్**

గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో సీఎం జగన్ రెడ్డి ప్రవేశపెట్టిన సరికొత్త పథకం జగనన్న దోపిడీ గ్యారెంటీ స్కీమ్ అని, టీడీపీ జాతీయ అధికారప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ఒక గ్యారెంటీని అందించే నాయకుడు చంద్రబాబు నాయుడు అయితే, రాష్ట్ర సంపద దోపిడీకి గ్యారెంటీనిచ్చే పెత్తందారు జగన్ రెడ్డని విమర్శించారు. జగనన్న దోపిడీ గ్యారెంటీ పథకంలో తనకు నచ్చిన కాంట్రాక్ట్ సంస్థలు, వ్యక్తులకు ప్రజల సొమ్ము దోచిపెట్టడానికి వీలుగా ముఖ్యమంత్రి గ్యారెంటీ లెటర్స్ ఇస్తున్నారని, ఫైనాన్షియల్ నిబంధనలకు విరుద్ధంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఫలానా తేదీన మీకు చెల్లింపులు చేస్తామని అడ్డగోలుగా తమకు నచ్చిన సంస్థలకు గ్యారెంటీ లెటర్స్ ఇస్తున్నారని అన్నారు. మెగా ఇంజనీరింగ్ సంస్థకు జగన్ సర్కార్ ఇప్పటికే రూ.255 కోట్ల చెల్లింపులకు సంబంధించి 7 గ్యారెంటీ లెటర్స్ మంజూరు చేసిందన్నారు. 2024 ఆర్థిక సంవత్సరంలో చెల్లింపులు చేస్తామని చెబుతూ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీ లెటర్స్ తీసుకొని కాంట్రాక్ట్ సంస్థలు నేరుగా రుణాలకోసం బ్యాంకుల్ని ఆశ్రయిస్తున్నాయని, 2024 బడ్జెట్ ప్రవేశపెట్టకుండా శాఖలవారీగా కేటాయింపులు జరక్కుండా ఫైనాన్షియల్ నిబంధనలు, బిజినెస్ రూల్స్కు విరుద్ధంగా ఇలా ఎలా గ్యారెంటీ లెటర్స్ ఇస్తున్నారో పిట్టకథల మంత్రి బుగ్గన చెప్పాలన్నారు. ఆరోగ్యశ్రీ పథకం అమలుచేస్తున్న ఆసుపత్రులకు రూ.1000 కోట్లకు పైగా బకాయిపడిన స్థితిలో నవంబర్ 27 నుండి వైద్యసేవలు నిలిపివేస్తామని ఆసుపత్రులు చెప్పినా జగన్ రెడ్డిలో చలనం లేదని విమర్శించారు. ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు బకాయిలు చెల్లించలేని సీఎం తనకు నచ్చినవారికి గ్యారెంటీ లేఖలు ఇస్తూ దోపిడీకి తెగబడుతున్నారని ఆరోపించారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో వివిధ ప్రాజెక్ట్ పనులు చేసిన కాంట్రాక్టర్లకు రూ.30 వేల కోట్లు చెల్లించాలని, పనులు నిలిపివేసినా స్పందించని ముఖ్యమంత్రి నేడు అయినవాళ్ళకు మాత్రం ఆఘమేఘాలపై గ్యారెంటీ లేఖలు జారీ చేస్తున్నారన్నారు. అత్యంత దుర్మార్గంగా గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా చేస్తున్న గుత్తేదారులకు కూడా వందలకోట్లు బకాయిపెట్టి నేడు నీటి సరఫరా ఆగిపోయే దుస్థితి కల్పించారన్నారు. చంద్రబాబు కృషితో రాష్ట్రానికి వచ్చిన ఏఐబీ, ఎన్డీబీ రుణాలతో ప్రారంభమైన రోడ్ల ప్రాజెక్టులకు కూడా చెల్లింపులు చేయకపోవడం వల్ల పనులు నిలిచిపోయాయని, రాష్ట్రంలోని రోడ్లు గుంతల మయమయ్యాయని పట్టాభిరామ్ అన్నారు. నత్తనడకన పోలవరం పనులు చేస్తున్న మెగా ఇంజనీరింగ్ సంస్థకు వందలకోట్లు దోచిపెడుతున్నారని, అన్నమయ్య ప్రాజెక్ట్ ఆధునికీకరణకు గతంలో ప్రభుత్వనిర్లక్ష్యం వల్ల నష్టపోయినవారికి రూపాయి ఇవ్వడానికి జగన్ రెడ్డికి మనసు రాలేదన్నారు. అయినవారికి దోచిపెట్టేందుకు రూల్స్కు విరుద్ధంగా గ్యారెంటీ లేఖలు ఇస్తున్న జగన్ సర్కార్ ప్రజాశ్రేయస్సుతో ముడిపడి ఉన్న అనేక పథకాలు, పనులకు మాత్రం వేలకోట్లు బకాయిపెట్టి, రాష్ట్రాభివృద్ధిని, సంక్షేమాన్ని గాలికొదిలేసిందని పట్టాభిరామ్ తీవ్రస్థాయిలో విమర్శించారు.

# మిస్ యూనివర్స్ 2023గా నికరాగ్వా భామ

● చరిత్ర సృష్టించిన షేనిస్ ● ఎల్‌సాల్వడార్ రాజధాని శాన్ సాల్వడార్‌లో మిస్ యూనివర్స్ 2023 పోటీలు ● మిస్ యూనివర్స్‌గా ఎన్నికైన తొలి నికరాగ్వా భామగా షేనిస్ రికార్డ్ ● టాప్-20లోనే ఆగిన భారత భామ శ్వేత శారద



శాన్ సాల్వడార్ : నికరాగ్వా అందాల భామ షేనిస్ పలాసియోస్ మిస్ యూనివర్స్ 2023గా ఎన్నికైంది. ఎల్‌సాల్వడార్ రాజధాని శాన్ సాల్వడార్‌లోని జోస్ అడాల్ఫో పనెడా ఎరీనాలో శనివారం జరిగిన బిగ్ ఈవెంట్‌లో షేనిస్ పేరు ప్రకటించగానే ఆడిటోరియం కరతాళ ధ్వనులతో మార్మోగింది. తన పేరు ప్రకటించగానే షేనిస్ కన్నీళ్లు ఆపుకోలేకపోయింది. అంతకుముందు కొన్ని క్షణాల పాటు ఆడిటోరియంలో నిశ్శబ్దం ఆవరించింది. క్షణాలు ఉద్విగ్నంగా మారాయి. అమెరికాకు చెందిన మిస్ యూనివర్స్ 2022 ఆర్ బోనీ గాబ్రియెల్ విజేత షేనిస్‌కు కిరీటం తొడిగింది. మిస్ యూనివర్స్ 2023గా ఎంపికైన షేనిస్ ఆ ఘనత సాధించిన తొలి నికరాగ్వా మహిళగా రికార్డులకు ఎక్కింది. ప్రత్యేకంగా డిజైన్ చేసిన గౌనులో షేనిస్ మెరిసింది. ఆస్ట్రేలియాకు చెందిన మోరయ విల్సన్ సెకండ్ రన్నరప్‌గా నిలవగా, థాయిలాండ్ ముద్దుగుమ్మ అంటోనియా పోర్సిల్డ్ ఫస్ట్ రన్నరప్‌గా ఎంపికైంది. మిస్ యూనివర్స్ 2023 అందాల పోటీల్లో చండీగఢ్‌కు చెందిన శ్వేత శారద భారత్‌కు ప్రాతినిధ్యం వహించింది. టాప్–20 ఫైనలిస్టుల్లోకి చేరినా ఆ తరువాత వెనుకబడింది. పాకిస్తాన్ కూడా తొలిసారి ఈ పోటీల్లో పాల్గొంది. ఈ 72వ మిస్ యూనివర్స్ 2023 పోటీల్లో మొత్తం 84 దేశాల అందాల భామలు పాల్గొన్నారు. అమెరికన్ టెలివిజన్ పర్సనాలిటీ జీనీ మాయ్, మిస్ యూనివర్స్ 2012 ఒలివియా కల్పోతో పాటు అమెరికన్ టీవీ ప్రజెంటర్ మారియా మెనౌనోస్ ఈ పోటీలకు హోస్ట్‌గా వ్యవహరించారు.

# ఖర్గే ‘బాప్’ వ్యాఖ్యపై మోడీ ఫైర్



జైపూర్ : తన తండ్రి గురించి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రధాని నరేంద్ర మోడీ ఆరోపించారు. తెలంగాణలో శుక్రవారం జరిగిన ఒక ఎన్నికల సభలో ఖర్గే హిందీలో ప్రసంగిస్తూ, మోడీ అబద్ధాలకోరు కాగా, ఆయన బాప్ (తండ్రి) ఇక్కడ ఉన్నాడు అని కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు. శనివారం రాజస్థాన్‌లో మోడీ మాట్లాడుతూ, ‘ప్రజల కోసం నేను పని చేస్తుంటే కాంగ్రెస్‌కు నచ్చడం లేదు. 40 ఏళ్ల క్రితమే చనిపోయిన నా తండ్రిని శుక్రవారం కాంగ్రెస్ అధ్యక్షుడు తిట్టారు. ఖర్గేజీ మీరు గతంలో ఇలా లేరు కదా : ఇప్పుడు ఏమైంది?’ అని అన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం దేశానికి ఆదర్శం

**ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు**



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఇందిరా గాంధీ ప్రధానిగా దేశానికి చేసిన సేవలు మరువలేనివని స్ఫూర్తిదాయకమైన పాలన అందించారని దేశానికే కాదు ఇందిరాగాంధీ ప్రపంచానికి ఆదర్శప్రాయులని ఏపీసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఇందిరమ్మ సేవలను కొనియాడారు. ఆదివారం ఆంధ్ర రత్న భవన్ లో జరిగిన ఇందిరాగాంధీ జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రుద్రరాజు ఇందిర రాజ్యం మళ్లీ రాబోతుందని అన్నారు. గరీబీ హటావో బ్యాంకులు జాతీయకరణ వంటి నినాదాలను పేద ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించాయని గుర్తు చేశారు. ఇందిర ధైర్య సాహసాలు రాజనీతి వారి పరిపాలన దేశానికి విలువ కట్టలేనివని ఆయన పార్టీ శ్రేణులకు వివరించారు. ఇందిరాగాంధీ స్ఫూర్తిని అందరూ ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో పార్టీని విజయపథం వైపు నడిపించాలని రుద్రరాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన గిడుగు రుద్రరాజు మొట్టమొదటగా రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు.

# ఝాన్సీ లక్ష్మీబాయి స్ఫూర్తిని పుణికిపుచ్చుకోవాలి

**జనసేన అధినేత పవన్ కల్యాణ్**



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి స్ఫూర్తిని పుణికి పుచ్చుకోవాలని, మాతృదేశం కోసం బ్రిటిషర్లతో పోరుసల్పి ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన ఝాన్సీ లక్ష్మీబాయిని మనం ఎల్లవేళలా స్మరణలో ఉంచుకోవాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఆదివారం ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా పవన్ ఆ వీరనారికి హృదయపూర్వకంగా అంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నారీమణుల్లో ఉండే నాయకత్వ లక్షణాలు ఆమెలో ఉన్నాయని, రాజకీయాల్లోకి వచ్చేందుకు, పాలనలో తమ ముద్రను వేసేందుకు ఈతరం మహిళలు సంసిద్ధులు కావాలని పిలుపిచ్చారు. మహిళల శక్తి సామర్థ్యాలు చాటే క్రమంలో ఝాన్సీ లక్ష్మీబాయిలోని తెగువను ఆదర్శంగా తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు.

# ఆడవాళ్ల మీద పడి ఏడుస్తావ్ ఏంటి సాయిరెడ్డి?

**అయ్యన్న పాత్రుడు**



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇటీవల ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరిని టార్గెట్ చేస్తూ వరుసగా ట్వీట్లు చేస్తుండడం తెలిసిందే. ఆ ట్వీట్లలో చంద్రబాబు కుటుంబ సభ్యులను కూడా విజయసాయి ప్రస్తావిస్తున్నారు. ఈ నేపథ్యంలో, విజయసాయిరెడ్డిపై టీడీపీ సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు మండిపడ్డారు. ఉదయం లేస్తే ఇంట్లో ఆడవాళ్ళపై పడి ఏడుస్తావ్ ఏంటి సాయిరెడ్డీ? భువనేశ్వరి గారు, పురందేశ్వరి గారి గురించి ఏడవడం మానేయ్! నీకు ధైర్యం ఉంటే విజయలక్ష్మి, షర్మిల ఎక్కడ? బాబాయ్ వివేకా ఎక్కడ అని జగన్ ని అడుగు కసాయి రెడ్డీ! అంటూ అయ్యన్నపాత్రుడుసవాల్ విసిరారు.

# కేసీఆర్ దూకుడు

## ఇప్పటికే ఆరు పదుల సభలతో అదరగొట్టిన సీఎం

● రాష్ట్రంలో సుడిగాలి పర్యటనల జోరు ● ప్రచార పర్వంలో నయా పంథా ● కాంగ్రెస్ బిజెపి లక్ష్యంగా ఆరోపణాస్త్రాలు ● మాట తప్పను, మడమ తిప్పనంటూ వ్యాఖ్యలు ● దళితులపై కాంగ్రెస్ శీత కన్ను ● గత పాలకుల చేతుల్లో తెలంగాణ విలవిల ● తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చినోడిని ● నా పైనే అవాకులు చవాకులు పేలుతారా! ● సబ్బండ వర్గాల ప్రతినిధినంటూ ప్రజా ఆశీర్వాద సభలలో కెసిఆర్ వ్యాఖ్యలు ● అండగా ఉండండి- ఆశీర్వదించండి అంటూ విన్నపం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించేందుకు ముఖ్యమంత్రి మరియు భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బహుముఖ వ్యూహాలకు పదును పెడుతున్నారు. తనదైన శైలిలో ప్రచారంలో దూకుడును ప్రదర్శిస్తున్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలను ఢీకొనేందుకు తన శక్తి యుక్తులను ప్రదర్శిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కె .చంద్రశేఖర్ రావు చేపట్టిన నియోజకవర్గాల పర్యటనలు, అందులో భాగంగా పాల్గొంటున్న ప్రజాఆశీర్వాద సభలు ఇప్పటికే 60 కి చేరుకున్నాయి. 33 రోజులపాటు అప్రతిహతంగా కొనసాగుతున్న ప్రజా ఆశీర్వాద సభలు, జన ప్రవాహం తో బీఆర్ఎస్ విజయోత్సవల సభలను తలపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పల్లె పల్లె నుంచి లక్షలాదిగా తరలివస్తున్న జనంతో నియోజకవర్గాల సభలు జాతరను తలపిస్తున్నాయి. ప్రతీసారి సాధారణ ఎన్నికలకు ముందు ప్రారంభించినట్టే ఈ సారి ఎన్నికల్లో కూడా హుస్నాబాద్ నుంచే ప్రజాఆశీర్వాద సభలకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారు. ఆక్టోబర్ 15 నుంచి మొదలైన ఈ సభలు రెండు విడతలుగా సాగి నవంబర్ 18నాటికి 33 రోజులు పాటు 60 సభలు దిగ్విజయంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రతీ సభలో సీఎం కేసీఆర్ ప్రసంగాలు ప్రజలను ఆలోచింపచేస్తున్నాయి.

అధినేత సీఎం కేసీఆర్ చెప్తున్న 60 ఏండ్లుగా జరగని అభివృద్ధిని పదేళ్లలో చేసి చూపించిన రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు వివరిస్తున్నారు. ప్రతీ సభలో గత ప్రభుత్వాలకు, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు తేడాలు గుర్తించాలని సీఎం ఇస్తున్న పిలుపుకు ప్రజలు



ఉత్సాహంగా స్పందిస్తున్నారు. తమ ప్రాంతానికి సీఎం కేసీఆర్ వస్తున్నాడని తెలిసిన ఆయా నియోజకవర్గాల ప్రజలు ఏది దొరికితే అది పట్టుకుని సభలకు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాలు వినడానికి , చెట్ల చిటారు కొమ్మలు, బిల్డింగ్ లు ఎక్కి వింటున్నారు. ఆటపాటలతో, కళాకారులు నింపుతున్న ఉత్సాహంతో సభ ప్రాంగణాలు కదం కలుపుతున్నాయి. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో ఎట్లైతే ప్రతి పల్లె కదిలి వచ్చిందో అంతకు మించిన చైతన్యంతో సీఎం కేసీఆర్ ప్రసంగాలు వినడానికి ఊర్లకు ఊర్లే తరలివస్తున్నాయి. నియోజకవర్గాల్లో జరుగుతున్న ప్రజాఆశీర్వాద సభలకు ప్రజలు లక్షలాదిగా తరలివస్తున్నారు. సీఎం కేసీఆర్ మాట తప్పడు, మడమ తిప్పడు అనే అచంచల విశ్వాసమే ప్రజలు పెద్దఎత్తున సభలకు వచ్చేలా చేస్తుంది. ఇచ్చిన మాట కోసం సీఎం కేసీఆర్ ప్రాణం పోయినా వెనుకాడరనే నమ్మకం ప్రజలకు ఉన్నది. ఈ నమ్మకం, విశ్వాసం ఒక్క రోజుతో కేసీఆర్ మీద ఏర్పడినది కాదు. తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పిడికెడు మందితో తెలంగాణ ఉద్యమం ప్రారంభించిప్పటి నుంచే తెలంగాణ జనం కేసీఆర్ పై విశ్వాసంతో వెంటనడిచింది, ఇప్పటి వరకు నడుస్తోంది.రైతులకు రైతుబంధు, రైతుబీమా, 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్. పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి నేరుగా రైతుల ఖాతాల్లోకి పంటలకు సంబంధించిన డబ్బులు జమ చేయడం వంటి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజాఆశీర్వాద సభల్లో ముఖ్యమంత్రి చెసిన ప్రసంగాలకు అవునంటూ ప్రజలు గళం కలుపుతున్నారు. గతంలో ఎన్నడు ఇలాంటి అభివృద్ధి జరగలేదని తేల్చిచెబుతున్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాదసభలో మాట్లాడిన ముఖ్యమంత్రి కేసీఆర్, తాను చెప్పే మాటలను విని వుట్టిగనే పోవద్దు. చెప్పిన మాటలను గ్రామాల్లో చర్చకు పెట్టాలని ప్రజలకు పిలువునిస్తు న్నారు. కేసీఆర్ పిలుపుకు ప్రజలు ఆలోచనచేస్తూన్నరు., తెలంగాణ అప్పుడెట్లుండే ఇప్పుడెట్లుండే అని పోల్చిచూస్తున్నారు. రాష్ట్రంలో గతంలో ఏ ప్రభుత్వాలు కేసీఆర్ మాదిరిగా అభివృద్ధి విషయంలో కనీసం ఆలోచన కూడా చేయలేదని, తెలంగాణ అభివృద్ధి ఇలాగే కొనసాగా లంటే బీఆర్ఎస్ కారు గుర్తుకే ఓటు వేసి ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించాలం టోంది తెలంగాణ రైతాంగ యావత్ సమాజం.గతంలో ఏ పాకులైనా ఇప్పటివరకు బీఆర్ఎస్ పాలనలో ఇచ్చినట్లు వేలల్లో పెన్షన్ ఇచ్చారా? అంటూ కేసీఆర్ ఆలేరు ప్రజా ఆశీ ర్వాదసభలో చెప్పడంతో నిజమే కేసీఆర్ సిఎం అయ్యాకే పెన్షన్లు వేలల్లో ఇస్తున్నారని, బతికేందుకు సరిపడే మొత్తం అందుతున్నదని గ్రామాల్లో పెన్షనుదారులు, వారి కుటుంబ సభ్యులు అంటున్నారు. కేసీఆర్ కాకుండా మిగతావారు గెలిస్తే పెన్షన్లు వస్తాయో రావో అనే భయం పెన్షన్లు పొందుతున్న వారిలో వ్యక్తమవు తున్నది. గతంలో ఎట్లుండె తెలంగాణ,ఇప్పుడు ఎట్లుంది తెలంగాణ అంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ మిర్యాలగూడ ప్రజా ఆశీర్వాద సభలో ప్రజలకు గుర్తు చేశారు.

# రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలో కాంగ్రెస్‌కు తెలుసు

● గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధికి ఇందిరాగాంధీ ఎంతో కృషి ● ఆమె మరణించి 40 ఏళ్లు అయినా ఇంకా ఆరాధిస్తున్నారు ● ఆదివాసీ సంస్కృతి అత్యున్నతమైన సంస్కృతి ● ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్‌లో ప్రియాంకా గాంధీ



తెలంగాణ బ్యూరోప్రతినిధి: గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధికి ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని, ఆమె మరణించి 40 ఏళ్లు అయినా ఇంకా ఆరాధిస్తున్నారని, ఆదివాసీ సంస్కృతి అత్యున్నతమైన సంస్కృతి అని ప్రియాంక గాంధీ అన్నారు. ఆదివారం ఖానాపూర్‌లో కాంగ్రెస్ విజయభేరి సభలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని, తెలంగాణను ఎలా అభివృద్ధి చేయాలో కాంగ్రెస్‌కు తెలుసునని అన్నారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షలు తెలిసే సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని, సిద్ధాంతాల ఆధారంగా నడిచే పార్టీ కాంగ్రెస్ అని ప్రియాంక వ్యాఖ్యానించారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రజల స్వప్నం నెరవేరలేదని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ప్రియాంక గాంధీ అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో జీవితాలు మారతాయని ఉద్యమకారులు కలలు కన్నారని, యువతకు కేసీఆర్ ఉద్యోగాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబంలో మాత్రం నలుగురికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేస్తామని ఆమె స్పష్టం చేశారు. ఉద్యమకారుల కటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని, ఏక కాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు. టీఎస్‌పీఎస్సీ వైఫల్యం వల్లే యువత ఆత్మహత్యలు జరుగుతున్నాయని ప్రియాంక అన్నారు. కాళేశ్వరం, మిషన్ భగీరథలో భారీగా అవినీతి జరిగిందని ప్రియాంక గాంధీ ఆరోపించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ నేతలు పెద్దలకే రుణమాఫీ చేస్తారని, రైతులు, కార్మికుల రుణాలను మాత్రం మాఫీ చేయదని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ , బీజేపీ, ఎంఐఎం కలిసే పనిచేస్తున్నాయని అన్నారు. తెలంగాణలో జరిగే అవినీతిపై ప్రధాని మోదీ ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతల ఇళ్లలోనే ఐటీ దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామని ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు.

## తెలంగాణ ఎన్నికల్లో 15 నియోజకవర్గాలపై దృష్టి

● భారీగా దాఖలైన నామినేషన్ల నేపథ్యం
● అదనంగా మరో 4368 ఈవీఎంలు
● కసరత్తు ప్రారంభించిన ఈసీ అధికారులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు మరో 11 రోజులు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో ఆ దిశగా ఎన్నికల సంఘం అడుగులు వేస్తున్నది. మరో 9 రోజుల్లో ప్రచారం కూడా పూర్తి కాబోతోంది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలన్నీ ప్రచారంలో మునిగి తేలుతున్నాయి. అదే సమయంలో ఎన్నికల సంఘం కూడా ఎన్నికల పోలింగ్ కు శరవేగంగా ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఇందులో భాగంగా కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత ఈసీ తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకుంది.

నవంబర్ 30న జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కోసం ఎన్నికల సంఘం తాజాగా మరో 4368 ఈవీఎంలకు ఆర్డర్ పెట్టింది. గతంలో 4978 ఈవీఎంలను మంజూరు చేసిన ఈసీ,ఇప్పుడు తాజాగా ఈ అదనపు ఈవీఎంల కోసం ఆర్డర్ ఇచ్చింది. దీనికి కారణం ఎన్నికల్లో దాఖలైన భారీ నామినేషన్లే. సాధారణంగా ప్రతీ అసెంబ్లీ సెగ్మెంట్ కోసం ఎన్ని ఈవీఎంలు అవసరం అవుతాయన్న దానిపై ఈసీకి ఓ అంచనా ఉంటుంది. కానీ ఈ అంచనాల్ని కూడా దాటేసి నామినేషన్లు దాఖలు కావడంతో అదనపు ఈవీఎంలను తెప్పించాల్సి వస్తోంది. తెలంగాణలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ పడుతున్న అభ్యర్థులు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో అదనంగా 4,368 యూనిట్లు అవసరం అయ్యాయి. అయితే ఈ ఈవీఎంలన్నీ హైదరాబాద్ జిల్లాకే అవసరం అవుతుండటం ఇక్కడ మరో విశేషం. ఈసీ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ జిల్లాలో తాజాగా ఆర్డర్ పెట్టిన ఈవీఎంలతో కలిపి మొత్తం ఈవీఎంల సంఖ్య 9,346కు చేరింది. ఇది 125 శాతం అదనంగా అంచనా వేశారు. హైదరాబాద్ పార్లమెంటు సీటు పరిధిలోకి వచ్చే నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి 32 మందికి పైగా అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఇందులో ఒక్కో పోలింగ్ స్టేషన్కు మూడు బ్యాలెట్ యూనిట్లు అవసరం కాగా,ఈ సెగ్మెంట్లలో 16 మందికి పైగా అభ్యర్థులు బరిలో ఉన్నందున 11 నియోజకవర్గాలకు రెండు యూనిట్లు అవసరం అవుతున్నాయి. అలాగే మూడు నియోజకవర్గాల్లో 16 కంటే తక్కువ మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నందున ఒక బ్యాలెట్ యూనిట్ మాత్రమే సరిపోతుంది.

# అధికారంలోకి రాగానే ప్రజా దర్బార్


● కాంగ్రెస్ మేనిఫెస్టో బీఆర్ఎస్ పార్టీని భయపెడుతోంది ● అధికారంలోకి రాగానే 2 లక్షలకు పైగా ఉద్యోగాలు భర్తీ ● రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతాం ● 110 సీట్లలో డిపాజిట్లు రాని పార్టీ బీసీని సీఎం ఎలా చేస్తుంది? ● మీట్ ది ప్రెస్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సచివాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో రేవంతడ్డి పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో బీఆర్ఎస్ పార్టీని భయపెడుతుందని రేవంతడ్డి విమర్శించారు. అధికారం కోల్పోతున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ విచక్షణారహితంగా మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు. తాము అధికారంలోకి రాగానే 2 లక్షలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీనిచ్చారు. తెలంగాణ ప్రస్థానాన్ని మూడు భాగాలుగా చూడాల్సి ఉంటుందని రేవంతడ్డి పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలన.. సమైక్య పాలకుల ఆధిపత్యం.. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన విధ్వంసమని అన్నారు. తెలంగాణ చరిత్ర చూస్తే.. ఆకలినైనా భరించింది కానీ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టలేదని గుర్తుచేశారు. అందుకే నాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని పేర్కొన్నారు. సమైక్య రాష్ట్రంలో సమాన అభివృద్ధి, సమాన అవకాశాలు దక్కలేదని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూశారని ఆరోపించారు. అందుకే స్వేచ్ఛ, సమానత్వం, సమాన అభివృద్ధి కోసం తెలంగాణ ప్రజలు ఉద్యమించారని పేర్కొన్నారు. కొట్లాడి తెలంగాణ సాధించుకున్నామని.. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ఆధిపత్య ధోరణితోనే ముందుకు వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా తెలంగాణ ప్రజలు కోరుకున్న స్వేచ్ఛ, సమానత్వం, సమాన అభివృద్ధి అందలేదన్నారు. అందుకే మరోసారి ఉద్యమించాల్సిన పరిస్థితి తెలంగాణలో ఏర్పడిందని స్పష్టం చేశారు. నిరంకుశ నిజాంకు పట్టిన గతే కల్వకుంట్ల కుటుంబానికి తెలంగాణ ప్రజలు రుచి చూపించబోతున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకే కాంగ్రెస్ మేనిఫెస్టోను రూపొందించామని వెల్లడించారు. ప్రజలు ఇచ్చే తీర్పుకు కొలబద్ధగా పాలసీ డాక్యుమెంట్ను ప్రజల ముందుంచామని తెలిపారు. తుది దశ తెలంగాణ ఉద్యమంలో మీడియా ముందుభాగాన నిలవాలని సూచించారు. కేసీఆర్కు రైతు రుణమాఫీ చేయాలన్న చిత్తశుద్ధి లేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతాం.. అందులో అనుమానం లేదు. అధికారం కోల్పోతున్నామన్న విచక్షణ కోల్పోయి కేసీఆర్, కేటీఆర్, హరీశ్, కవిత మాట్లాడుతున్నారు. తెలంగాణ ఏర్పాటు ఖాయమైనప్పుడు సీమాంధ్ర పాలకులు మాట్లాడినట్లు ఇవాళ వాళ్లు మాట్లాడుతున్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక రేషనలైజేషన్ పేరుతో 12 వేల పాఠశాలలు మూసేశారు. ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో ఖాళీలను భర్తీ చేయలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేస్తాం. యూపీఎస్సీ తరహాలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తాం అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజలను బానిసలుగా చూస్తున్న కేసీఆర్ను గద్దె దించాలని రేవంతడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజలకు ఇదే చివరి ఉద్యమం కావాలని సూచించారు. ఈ ఉద్యమం పరిపాలన కోసమని, అధికారం కోసం కాదని.. తెలంగాణ ఆత్మగౌరవం కోసమన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు విస్పష్టమైన తీర్పు ఇవ్వబోతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్కు ఫెడరల్ స్ఫూర్తి తెలియదని.. ఆయన రాచరికం అనుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ సీఎం హోదాలో అబద్ధాలు చెప్పి ప్రజల్ని నమ్మించాలని చూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఇస్తున్న విద్యుత్ కొంటున్నది కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఛత్తీస్గఢ్ నుంచి కాదా? అని రేవంత్ ప్రశ్నించారు. సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేయలేని కేసీఆర్.. కాంగ్రెస్పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని రేవంతడ్డి ఆరోపించారు. రాష్ట్రాల ఆదాయం ఆధారంగా ప్రాధాన్యతలు ఉంటాయి. 2 వేల పెన్షన్ గురించి కేసీఆర్ మాట్లాడుతున్నారు. కేసీఆర్ ఇచ్చే పెంషాన్ కంటే కర్ణాటకలో పెన్షన్తో పాటు మహిళలకు అదనంగా నగదు బదిలీ అవుతోంది. కేసీఆర్ సవాల్లో పస లేదు. 60 నెలల్లో కేసీఆర్ పేదలకు 1 లక్షా 80 వేలు బాకీ ఉన్నారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 110 సీట్లలో డిపాజిట్లు రాని పార్టీ.. రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రిని ఎలా చేస్తుందని బీజేపీని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. బీజేపీ 10 రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే.. ఒకరు మాత్రమే ఓబీసీ సీఎం ఉన్నారని ఆయన తెలిపారు. బీసీ గణన చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నా బీజేపీ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీగణన చేయలేని పార్టీ బీసీ సీఎంను ఎలా చేస్తుందని నిలదీశారు. బలహీనవర్గాలు కేసీఆర్ను ఓడించాలన్న కసితో ఉన్నారని, ఆ ఓట్లను చీల్చి కేసీఆర్కు సహకరించడమే బీజేపీ వ్యూహమని దుయ్యబట్టారు. ఎన్నికల కోసమే బీజేపీ ఎస్సీ వర్గీకరణ హామీ ఇస్తుందని వ్యాఖ్యానించారు. ఏబీసీడీ వర్గీకరణపై గతంలో వెంకయ్య నాయుడు సభ నిర్వహించి 100 రోజుల్లో చేస్తామన్నారు... ఇప్పటికీ అతీగతి లేదని ఎద్దేవా చేశారు. బిల్లు పెడితే మద్దతు ఇస్తామని కాంగ్రెస్ చెబుతున్నా.. బీజేపీ ఆ దిశగా చర్యలు చేపట్టడంలేదని విమర్శించారు. దళితుల ఓట్లు కాంగ్రెస్కు రాకుండ చీల్చేందుకే కమిటీతో కాలయాపన అని ఆరోపించారు. కేసీఆర్ ఉద్యమకారుడు కాదు ఫక్తు రాజకీయ నాయకుడు ఆయనకు రావాల్సినదానికంటే ఎక్కువే వచ్చాయి అని రేవంత్ రెడ్డి విమర్శించారు. కానీ తెలంగాణ అమరుల కుటుంబాలకు దక్కాల్సిన గౌరవం దక్కలేదు..కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యమకారుల కుటుంబాలను గుర్తించి ఆదుకుంటాం...స్వాతంత్ర్య సమరయోధులతో సమానంగా తెలంగాణ ఉద్యమకారులను గౌరవిస్తామన్నారు. అధికారంలోకి రాగానే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆదాయాన్ని పెంచడం పేదలకు పంచడం కాంగ్రెస్ విధానం..ప్రగతిభవన్ ను డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భవన్ గా మారుస్తామన్నారు రేవంత్ రెడ్డి. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ప్రపంచంతో పోటీ పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. కేసీఆర్ లా ఉన్నవాటిని కూలగొట్టి కొత్తవాటిని కట్టే విధానాలకు కాంగ్రెస్ స్వస్తి పలుకుతుందన్నారు. ఎఫ్ఆర్బీఎం నిబంధనలకు అనుగుణంగానే బడ్జెట్ ను ఖర్చు చేస్తామన్నారు. సీఎం ఎవరనేదానిపై పార్టీ అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.కౌలు రైతులను గుర్తిస్తాం... వారికి గుర్తింపు కార్డు ఇచ్చి ఆదుకుంటామన్నారు రేవంత్ రెడ్డి.

# ద్రోహులతో జరభద్రం

● తెలంగాణ సమాజానికి కాంగ్రెస్ వాళ్లు శనిలాంటోళ్లు ● ఆ పార్టీ వస్తే అంతా ఉల్టా ● ఆ పార్టీతో ఆగమైతం- అధోగతిపాలయితం ● లంచాల రాజ్యం- దళారుల బోజ్యమే ● రైతుబంధుపై ఈర్ష్య ఎందుకో ● దొడ్డిదారిన అధికారం కోసం తహతహ ● వాళ్లను శంకరగిరి మాన్యాలు పట్టించండి ● 24 గంటల విద్యుత్‌పై వెటకారమా ● రేవంత్ రెడ్డివి లఫంగి మాటలు ● ప్రజా ఆశీర్వాద సభలలో ముఖ్యమంత్రి కేసీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చే హామీలు ఆందోళన కలిగిస్తున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పేర్కొన్నారు. కేవలం అధికారం కోసం అంత ఘోరంగా దిగజారాల్నా అని సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన కొల్లాపూర్, కల్వకుర్తి, నాగర్ కర్నూల్ లలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలలో పాల్గొన్నారు. కాంగ్రెస్, బిజెపి లపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగిస్తూ కాంగ్రెస్ వాళ్లు తెలంగాణ ద్రోహులనిమర్శించారు. తెలంగాణ సమాజానికి కాంగ్రెస్ వాళ్లు శని లాంటి వాళ్ళని ధ్వజమెత్తారు. ఆ పార్టీ వస్తే అంతా ఉల్టా అయితదని, ఆ పార్టీతో ఆగమైతం, అధోగతి పాలైతమని స్పష్టం చేశారు. రైతుబంధుపై కాంగ్రెస్ కు అసలు ఈర్ష్య ఎందుకని విరుచుకుపడ్డారు. దొడ్డిదారిన అధికారం కోసం తహతహలాడుతున్నారని ఆరోపించారు. వాళ్లకు శంకరగిరి మాన్యాలు పట్టించాలని పిలుపునిచ్చారు. పనికిరాని వాగ్దానాలు ఇస్తున్న కాంగ్రెస్ నేతలపై ముఖ్య మంత్రి విమర్శలు గుప్పించారు. తెలంగాణ ధరణి తీసేస్తే రైతులు తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ దళారులు, లంచాల రాజ్యం వస్తుందని ఆయన దుయ్యబట్టారు.రైతుబంధు ద్వారా ప్రజల సొమ్ము వృథా చేస్తున్నానని కాంగ్రెస్ నేతలు అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు కరెంట్ కూడా 24 గంటలు అవసరం లేదని పీసీసీ అధ్యక్షుడు అంటున్నారని, అవన్నీ లఫంగి మాటలు అని కేసీఆర్ దుయ్యబట్టారు. రైతులకు రైతుబంధు, 24 గంటల కరెంట్ వద్దా అని సీఎం ప్రశ్నించారు. ధరణి తీసేస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారని, అప్పుడు రైతుబంధు, ధాన్యం అమ్మిన డబ్బులు ఎలా వస్తాయని కేసీఆర్ నిలదీశారు.కాంగ్రెస్ హయాంలో పింఛను ఎంత ఇచ్చారు , ఇప్పుడు ఎంత ఇస్తున్నారని కేసీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో పేదరికం, వలసపోవుడు, బతుకపోవుడేనని ,లంబాడీ బిడ్డలు హైదరాబాద్లో ఆటోలు నడపాల్సి వచ్చిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. జైపాల్ యాదవ్ను గెలిపిస్తే రైతుబంధును ఎకరానికి రూ. 16 వేలకు పెంచుతామని కేసీఆర్ హామీ ఇచ్చారు. మీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నా వెంట పడి రెండు డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ తీసుకొచ్చాడని సీఎం ప్రశంసించారు. ఇక్కడి 40 తండాలను గ్రామ పంచాయితీలు చేసుకున్నామని , గిరిజన బిడ్డల రిజర్వేషన్ను 10 శాతానికి పెంచామని కేసీఆర్ తెలిపారు. అంతకుముందు నాగర్ కర్నూల్లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన ప్రసంగిస్తూ 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ఏం చేసిందో ఆలోచించాలని,ఒకనాడు ఉన్న తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్ పార్టీయేనని కేసీఆర్ దుయ్యబట్టారు. బలవంతంగా తీసుకెళ్లి ఆంధ్రతో కలిపి ఇబ్బంది పెట్టారని సీఎం ధ్వజమెత్తారు. ఆంధ్రలో కలపడం వల్ల 60 ఏళ్లు ఎన్నో బాధలు పడ్డామని, ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ మళ్లీ సాధించుకున్నామని కేసీఆర్ గుర్తుచేశారు. పక్కనే ఉన్నప్పటికీ మహబూబ్నగర్ ప్రజలు కృష్ణా జలాలకు నోచుకోలేదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక నిపుణులతో చర్చించి సంక్షేమ పథకాలు రూపొందించామని కేసీఆర్ వివరించారు. రూ.200 ఉన్న పింఛన్లను రూ.2 వేలకు పెంచామని సీఎం గుర్తుచేశారు. 3 కోట్ల మందికి కంటి పరీక్షలు చేయించ, 80 లక్షల మందికి కళ్లద్దాలు పంపిణీ చేశామని కేసీఆర్ తెలిపారు. రాష్ట్రంలో 60 లక్షల మందికి రైతుబంధు ఇస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆకలిచావులు తప్ప ఇంకేమీ ఉండలేదని , మహబూబ్నగర్ జిల్లాలో ఒకప్పుడు గంజి కేంద్రాలు నడిపారని కేసీఆర్ గుర్తుచేశారు. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చి రూ.2కే కిలో బియ్యం ఇచ్చారని, కాంగ్రెస్ పాలన బాగుంటే తెలుగుదేశం పార్టీ ఎందుకు పుట్టి వుండేదని సీఎం ప్రశ్నించారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 20 నవంబర్ 2023

suryaeditpage@gmail.com

## విప్లవ్ అండ్ విప్లవ్



ప్రకృతి కిరణం తగిలింది
అవిసిన నేత్రానికి
విప్పారింది మనిషి కొమ్మపై
తాత్కాలిక సున్నితత్వం
వదిలేసిపోకు ఈ ఒంటరీకరణ
సూత్రంలో
అసలే నిజం జారిపోతా ఉంది
పాకర పట్టిన నాలుకల్లోంచి
ఈ నోర్లు సత్యం విప్పవు
కప్పెట్టిన పొగ మాదిరి
మేము తప్పో మా విధానం తప్పో
చిక్కుముడిల జీవితాల్లోంచి
అంతు చిక్కని సమీకరణల పరంపర
ఎన్నిమార్లు ఒద్దనుకున్నా
ఇదొక అధికారపు కంచె
ఢంకా బజాయిద్దమా
నెత్తిన బరువులు మూటలు
ఏ శాంతియుత మౌన మార్గమో
ఆశ్రయిద్దమా
పొసిగేవి అనుకూలమైనవి
చూసుకుందమా
నప్పుదు లోపల పేగులు తంతయి
నరాలు ఎఱ్ఱబడతయి
గొంతుల ఆక్రోశ ధ్వనులు
భయం దుప్పటిల కుతకుతలాడుతయి
అటూ ఇటూ కాకుండా పోతామేమో
బ్రతుకు నిర్వచనం మారుస్తామేమో
మళ్ళీ మనిషిగా ఎప్పుడు పుడతామేమో?
పుట్టుకే ఒక విప్లవం కదా
రెండూ ఒకే కడుపుల నుంచి
ప్రభవించినవి
శిశువు అరుపులాగా
దాన్ని మాత్రం నులిపెయ్యకు
మిత్రమా గుండెను సానపెట్టు
గొంతును రాటుదేల్చు!!

**– వగ్గు రఘువీర్**
**9603245215**

## సంకల్పం



అసాధ్యం కాదేదీ
లక్ష్యం దిశగా అడుగులు వేస్తూ
పట్టుదలకు పగ్గాలు నువ్వప్పగిస్తే!.
శ్రమకు శ్రమ తెలియదుగా
శ్రమను నమ్ముకుని శిఖరాలను
చేరుతుంటే
నలుగురికి వేకువ చుక్కానిగా నువ్వు
నిలుస్తుంటే.
నేనూ అనే స్వార్థం విడనాడి
మనం అనే పదాలను పలికే ప్రతిక్షణం
విజయం నీ సొంతమే గా..
గెలుపు బావుటా ఎగురవేసిది
నీ తోటివారేగా..
వారి విజయ దరహాసమే
నీ ఆత్మ తృప్తికి దక్కే పురస్కారమేగా.
సుదూర తీరాలను చేరాలనే నీసంకల్పం
చరిత్రలో యువతకు దిశానిర్దేశం.
అదే నీ ఉనికికి సాక్ష్యం.

**రాము కోలా**
**9849001201**

## నీరు పల్లమెరుగు



మనసిచ్చిన దేవుడు
మతిమరుపు ఇచ్చాడు
మనసు మరుపు మాయలు
మాయల మర్మమెరిగిన
మనిషి మహాదేవుడు
చీకటి వెలుగులు ఇచ్చాడు
వెలుగు చూసే కళ్ళు ఇచ్చాడు
చీకటిలో వెలుగు నింపే
చిరు ఆశల దీపం ఇచ్చాడు
పగలు రేయి ల రోజు ఇచ్చాడు
సూర్యచంద్రుల వెలుగిచ్చాడు
మంచి చెడులు ఇచ్చాడు
తెలుసుకునే తెలివిచ్చాడు
ఎండ వానలిచ్చాడు
సేద తీరే తావులిచ్చాడు
చెట్టు చేమలిచ్చాడు
పంట ఫలాలు ఇచ్చాడు
మోదము ఖేదము ఇచ్చాడు
భయాలకు అభయాలు ఇచ్చాడు
నీరు నిప్పు ఇచ్చాడు
ఆకలి దప్పులు తీర్చాడు
అన్నీ నీకు ఇచ్చానంటాడు
అజ్ఞానం తొలగించుకోమంటాడు
పుట్టుకలు విమోచనా లు ఇస్తాడు
తానే అవతారమై అవతరిస్తాడు
నీరు పల్ల మెరుగు నిజం దేవుడెరుగు

**పి. బక్కారెడ్డి**
**9705315250**

## మీరు లేక

నవంబరు పదునాలుగు
బాలల దినోత్సవం ....
చాచాజీ జన్మదిన మహోత్సవం
వినమ్రంగా నమస్సుమాలు....
అలహాబాదులో లక్షాధికారివై పుట్టి
భిక్షాధికారులను తట్టి
విదేశాలలో విద్యనభ్యసించి
పండిట్ జీ గా కీర్తి గాంచి
దేశం కొరకై శిక్షలు అనుభవించి
భరతమాత ధాస్యశృంకలాలు తెంచి
నమ్రతగా ఆంగ్లేయుల ఫీచమణచి
మాకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని ప్రసాదించి
మోతీలాల్ ముద్దు బిడ్డగా ఖ్యాతినార్జించి
స్వర్గానికి నిర్గమించిన మా
భారత రత్నానివి

జవహర్ లాల్ సదా మీకు మా జోహార్లు
మీరులాల్అఎదపై గులాభి లాల్
ఉదయించే ఇనుడు లాల్.....
ఆనంద్ భవన్ – ఆస్తిపాస్తులను
దేశానికి అంకితం చేసిన
మహానుభావుడుజి
మిమ్ము తూలనాడే మూరు లకు
పుట్టగతులుండవులే ....
మా వెతలు గమనిస్తున్నావనుకుంట
మీ ఆత్మ సంకుల సమరమై ఉంటుంది
ఎందుకంటే? ఈ నికృష్ట పాలనలో
కలగన్న భారతదేశం మూగబోయింది
దేశపేరును మార్చుతారట?
బ్రిటీష్ సామ్రాజ్య వాదులను
మించి విర్రవీగుతున్నారు
నాటి సమరయోధులకు
గౌరవం అందని ద్రాక్ష
కక్షలు, కార్పణ్యాలు,హత్యలతో
కాపురం చేయమంటున్నారు
ప్రజలను మాయమాటలతో
శిఖరాలు ఎక్కిస్తున్నారు
మతం మత్తును ఇంజెక్టుఇస్తున్నారు
లౌకికతను పాతరేస్తున్నారు
మద్యాన్ని ఏరులుగా పారిస్తున్నారు
అత్యాచారాలను చలనచిత్రాలుగా
పరిగణిస్తున్నారు
మహిళా సాధికారిత తో
పరిహాసమాడుతున్నారు
మనది ప్రజాస్వామ్య మంటున్నారు
నిరంకుశంగా ప్రవర్తిస్తున్నారు
రాజ్యాంగాన్ని మార్చాలట?
తమ వేషభాషలతో పెట్రేగి పోతున్నారు
దేశపౌరులకు చుక్కలు
చూపెడుతున్నారుజి
దేశ రూపురేఖలే మార్చేట్టు ఉన్నారు
ఒక విప్లవ కవి తలపోసినట్టు....
చాచాజీ మీరు లేక మనదేశం
రాముడు లేని అయోధ్యలా ఉన్నది
కృష్ణుడు లేని ద్వారకలా ఉన్నది....
మీత్యాగాలకు, సేవలకు పాలకులు
మసిపూస్తున్నారు
ప్రకృతి లో వికృతి తిలకిస్తున్నారు
పయనమెటో తెలియకున్నది....

**నమిలకొండ నాగేశ్వర్ రావు**
**8688553470**

# వారణాశి నుండి గయకు, పిండప్రదానం చేసి, గయ నుండి వారణాశికి

## కాశీ, గయ యాత్రానుభవాల సమాహారం (2వ భాగం)



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

వారణాశి చేరుకున్న మొదటి రోజున మా ఐదుగురు బంధు మిత్ర బృందం (డాక్టర్ మనోహర్ రావు, డాక్టర్ భరత్ బాబు, విజయ్ శంకర్, దర్శనమ్ శర్మ, నేను, కాలభైరవ మందిరం, దండపాణి ఆలయం, మహా కాళేశ్వరం, విశ్వే శ్వర లింగ స్పర్శ దర్శనం, క్షీరాభిషేకం, అన్నపూర్ణ అమ్మవారి ఆలయ దర్శ న, గర్భాలయంలో మూల విగ్రహానికి పాద నమస్కారం, శ్రీచక్ర లింగ స్పర్శ, చివరగా, విశాలాక్షిమందిరంలో విశాలాక్షి, శక్తి పీఠం, శిఖర దర్శనం ముగించుకుని, మధ్యాహ్నం మూడు గంటల సమయంలో కాశీ విశ్వనాధ ఆలయం ప్రాంగణం నుండి బయటకు వచ్చి, పది నిమషాలలో బ్రహ్మాస్వ భవనం చేరుకున్నాం.

శ్రీఅన్నపూర్ణ, శ్రీవిశాలాక్షి సమేత శ్రీ కాశీ విశ్వనాథుని సన్నిధిలో ధార్మికుల కోసం, మా వెంట వచ్చిన యువ ఆధ్యాత్మిక వేత్త దర్శనమ్ శర్మ చొరవతో, తెలుగువారు ఏర్పాటుచేసిన ప్రసిద అశ్రమమే బ్రహ్మాస్వ భవనం. కాశీలోని కేదార ఘాట్ ప్రాంతంలో, సోనార్ పురా ప్రధాన రహదారిలో, క్షీర సాగర్ స్వీట్ హౌస్ పక్క సందులో వుందిది. పూర్వాశ్రమంలో జ్యోతిరప్తోర్యామ యాజి, విద్వదాహితాగ్ని, వేదవిద్యానిధి బ్రహ్మశ్రీ మాడుగుల మాణిక్య సోమయాజులుగా ప్రపంచానికి తెలిసి, జీవితమంతా వేదధర్మ పరిరక్షణ దీక్షలో గడిపిన, 'శ్రీశ్రీశ్రీ బ్రహ్మానంద తీర్థ స్వామి' మహాత్ముడి సత్సంకల్పం మేరకు ఈ భవనం ఏర్పాటయింది. ఈ మహానుభావుడు, ఉదయం ఆతుర సన్యాసం స్వీకరించి, సాయంకాలం శివసాయుజ్యం పొందారు.

మాణిక్య సోమయాజులు గారు వారి ధర్మపత్ని శ్రీమతి లలితా సోమిదేవమ్మ గారితో కలిసి శేష జీవితాన్ని కాశీలో గడుపుతున్న నేపథ్యంలో వారి మదిలో మెదిలిన ఆలోచన కార్యరూపమే ఇది. కాశీలో సదాచార సంపన్నులకు, ఆహితాగ్నులకు, తపోసంపన్నులకు, యతీశ్వరులకు, యోగ్యమయిన వసతి, స్వయంపాకం సౌకర్యం, భిక్షకు అనువయిన అశ్రమాలు లేవని సోమయాజులు గారు అనుభవ పూర్వకంగా తెలుసుకుని ధార్మిక బ్రహ్మాస్వ భవనం ఏర్పాటుకు సంకల్పించారు. వారి సర్వాధ్యక్షతన బ్రహ్మాస్వ భవనం ట్రస్టును, దర్శనమ్ వెంకటరమణ శర్మ అధ్యక్షులుగా, కాసుల చంద్రశేఖర శర్మ కార్యర్యదర్శిగా, కాసుల రాధా కృష్ణ శర్మ కోశాధికారిగా, మరో 11 మంది తన శిష్యులతో, ఔత్సాహిక ధార్మికులతో కలిసి నెలకొల్పారు.

ట్రస్టు సభ్యులు సోనార్ పురాలో 423 గజాల సువిశాల స్థలాన్ని ఎంపిక చేసుకుని, కొనుగోలు చేశారు. 'బ్రహ్మాస్వ భవనం – భూదాన సంకల్పం' అని వీరిచ్చిన పిలుపుకు విశ్వవ్యాప్త స్పందన లభించింది. పలువురి సంకల్ప బలంతో, అచిరకాలంలోనే తాత్కాలిక 'బ్రహ్మాస్వ భవనం' రూపుదిద్దుకొంది. ఆద్యతన భవిష్యత్తులో సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో, సమస్త వసతులతో కూడిన ఐదంతస్తుల భవన నిర్మాణం కోసం కార్యాచరణను ప్రణాళిక రూపకల్పన జరిగింది. ఇటీవలి పవిత్ర గంగా పుష్కరాల సందర్భంగా లక్ష మందికి అన్నప్రసాద వితరణ మహాయజ్ఞంతో 'బ్రహ్మాస్వ భవనం ట్రస్టు' ధార్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఆ పరంపరలోనే, కంచి కామకోటి పీఠం స్వామివారి చాతుర్మాస్య దీక్ష సందర్భంగా కాశీకి విచ్చేసిన 150 మంది అహితాజ్ఞులకు బ్రహ్మాస్వ భవనంలో వసతి, స్వయంపాకంతో భోజన ఏర్పాట్లను ట్రస్ట్ చేసింది.

ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్రహ్మాస్వ భవనంలో రెండు సోమయాగాలు, చండీ మహారుద్రయాగాలు జరిగాయి. కాశీలో చాతుర్మాస్య దీక్ష చేసిన కంచి కామకోటి పీఠాధిపతులు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి, శ్రీ గురు మదనానంద సరస్వతి పీఠాధిశ్వరులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి, శృంగేరి అనుబంధ శివగంగా మఠం శ్రీ పురుషోత్తమ భారతీ స్వామి, పరమహంస పరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ అమృతానంద సరస్వతి స్వామి, బ్రహ్మాస్వ భవనం సందర్శించి అనుగ్రహ భాషణం చేశారు. అనునిత్యం, పెద్ద సంఖ్యలో, నిష్టాగరిష్టులు, అహితాజ్ఞులు, వేద పండితులు, బ్రహ్మాస్వ భవనం ట్రస్టులో మడితో, శుచిగా భోజనాన్ని స్వీకరిస్తున్నారు. నిత్యం, నాలుగు నెలల పాటు, శ్రీశ్రీశ్రీ అమృతానంద సరస్వతి స్వామి వేదవ్యాస విరచిత శ్రీమద్ భాగవత ప్రవచనామృతం జరిగింది. కార్తీక మాసంలో ప్రతిరోజు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకంతో పాటు, వందలాది మందికి అన్నప్రసాద వితరణ అందించడానికి ట్రస్టు ఏర్పాట్లు చేసింది. అంత్య పుష్కరాల సందర్భంగా కూడా 12 రోజులపాటు మహా అన్న సమారాధనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

మా అందరికీ బ్రహ్మాస్వ భవనంలో, దర్శనమ్ వెంకటరమణ శర్మ గారు భోజన వసతి ఏర్పాటు చేశారు. కాశీ చేరుకోవడానికి ముందర హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయంలో ఉదయం 8 గంటల ప్రాంతంలో చేసిన బ్రేక్ ఫాస్ట్ తరువాత, ఆకలితోవున్న మా అందరికి అంత చక్కటి, రుచికరమైన, వేడి-వేడి, కొసరి-కొసరి వడ్డించిన భోజనం ఇంకా, మరీమరీ గుర్తు వస్తూనే వున్నది. భోజనంలో వడ్డించిన ప్రతి పదార్థం రుచిగా వుండడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. భోజనం తయారు చేసిన పిల్లలమర్రి సుజాత గారికి, ఆప్యాయంగా ప్రతిపదార్థం వడ్డన చేసిన కాశీ బ్రహ్మాస్వ భవనం ట్రస్టు మేనేజర్ మకరాల మరీచిక గారికి, భవనంలోనే వున్న ధార్మికులు మల్లాది వెంకట పూర్ణచంద్ర శాస్త్రి గారికి, మా బంధుమిత్ర బృందం పక్షాన మరోమారు ధన్యవాదాలు. మాతో పాటు, ప్రోటోకాల్ (పోలీసు) అధికారులు సంతోష్ తివారి, మరో సంతోష్, కార్ల డ్రైవర్లు రిషి ప్రజాపతి, సంజయ్ యాదవ్ లు కూడా తృప్తిగా, సంతోషంగా అక్కడే భోజనం చేశారు.

బ్రహ్మాస్వ భవనంలో విశ్రాంతి తీసుకుని, అరగంట ప్రయాణం చేసి, 'నమో ఘాట్' కు చేరుకున్నాం. అద్భుతంగా అక్కడి పరిసరాల నిర్వహణకు, యాత్రీకులకు సౌకర్యాలు సమకూర్చినందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి, బనారస్ లోక్ సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి అభినందనలు. మా వెంటవున్న ప్రోటోకాల్ అధికారుల సహాయంతో, గంగానదిలో ఘాట్లు చూస్తూ తిరగడానికి, దర్శనమ్ శర్మ, ప్రోటోకాల్ అధికారుల సూచన మేరకు, ప్రత్యక్షంగా గంగా హారతి తిలకించడానికి, కేవలం మాకోసమే అద్దెకు, ఒక బోటును ఏర్పాటు చేసుకున్నాం. ప్రతిరోజూ కాశీలో నిర్వహించే గంగా హారతి దృశ్యాలను, విదేశీయులతో సహా, వేలాది మంది తిలకిస్తుంటారు. హారతులను దశాశ్వమేధ్ ఘాటులో నిర్వహిస్తారు కనుక, పడవలలో కూర్చుని చూడడానికి, యాత్రీకులు మాలాగే దశాశ్వమేధ ఘాటుకు చూడడానికి చేరుకుంటారు.

గంగానదిలో సుమారు గంటన్నర బోటు షికారు చేశాం అందరం. నది మధ్యలో గంగాజలాలతో సంప్రోక్షణ చేసుకున్నాం. కేదార్ ఘాట్, రాజ్ ఘాట్, సింధియా ఘాట్, మందిర్ ఘాట్, ఇటీవల ఆధునీకరించబడిన మోడీ లలితా ఘాట్, తదిర ఘాట్లను బోటు ప్రయాణంలో తిలకించాం. హరిశ్చంద్ర ఘాట్, మణికర్ణిక ఘాట్ లలో శవాల దహనం గమనించాం. చివరకు దశాశ్వమేధ్ ఘాట్ చేరుకొని, సంతృప్తిగా 7 గంగా హారతులను కనులారా చూశాం. నమో ఘాట్ కు చేరుకొని, మొదటి రోజు బిజీ-బిజీ కార్యక్రమాన్ని ముగించుకుని, తిరుగు ప్రయాణమై, నేరుగా సర్క్యూట్ హౌజ్ ప్రభుత్వ అతిథి గృహానికి వెళ్లి, మాకు కేటాయించిన గదులలో స్నానపానాదులు ముగించుకుని, అక్కడ ఏర్పాటుచేసిన రుచికరమైన ఆహారాన్ని తీసుకుని, మర్నాడు ఉదయమే గయకు పోవాల్సి ఉన్నందున త్వరగా నిద్రకు ఉపక్రమించాం.

మర్నాడు అక్టోబర్ 31 ఉదయాన్నే స్నానాదులు పూర్తిచేసుకుని, అనుకున్న ప్రకారం గంటలు 5-30 కల్లా డ్రైవర్లు రిషి ప్రజాపతి, సంజయ్ యాదవ్ లు గెస్ట్ హౌజ్ లో తయారుగా వుండడంతో, గయకు బయల్దేరాం. వెంట బనారస్ కమీషనర్ కౌశల్ రాజ్ శర్మ ఏర్పాటుచేసిన ప్రోటోకాల్ అధికారి సంతోష్ తివారీ కూడా వచ్చారు. ఉదయమే బయల్దేరుతామన్న సమాచారాన్ని గయలో మాకు ఏర్పాట్ల కోసం ఆ జిల్లా కలెక్టర్ త్యాగరాజన్ గారు నియమించిన కలెక్టర్ కార్యాలయ అధికారి మనీష కుమార్కు తెలియచేశాం.

కాశీ నుండి గయకు చేరుకోవడానికి ఏడెనిమిది గంటలు పడుతుందనీ, రహదారి బాగుండదనీ, ఉదయం బయల్దేరి పోయి అక్కడ కార్యక్రమాలు ముగించుకుని తిరిగి అదేరోజు రావడం కష్టతరమనీ, మా ప్రయాణానికి ముందర మమ్మల్ని చాలామంది హెచ్చరించారు. అందుకే ముందు జాగ్రత్తగా కనీసం రెండు, వీలుంటే మూడు ప్రభుత్వ గదుల వసతి ఏర్పాటు చేయమని కోరాం. అయితే, మార్గమధ్యంలో రిలయన్స్ రెస్టారెంట్ లో బ్రేక్ ఫాస్ట్ చేయడానికి, వారణాశి నుండి గయకు 250 కిలోమీటర్ల ప్రయాణం పూర్తి చేయడానికి కేవలం 5-30 గంటల సమయం మాత్రమే పట్టింది. డ్రైవర్లు రిషి ప్రజాపతి, సంజయ్ యాదవ్ లు జాగ్రత్తగా, వేగంగా నడిపారు. గూగులమ్మ సహాయంతో సర్క్యూట్ హౌజ్ చేరుకొని, మనీష కుమార్ ను కలిసి, మరోమారు స్నానం చేసి, తడిబట్టలతో, అక్కడే మాకోసం వేచి వున్న పండిట్ కన్హయ్యన్ రావుతో కలిసి, పిండ ప్రదానం చేసే 'విష్ణుపథ్' ప్రదేశానికి చేరుకున్నాం.

విష్ణుమూర్తి స్వరూపంగా చెప్పబడే పవిత్ర ఫల్గు నది ఒడ్డు, పిండ ప్రదానం నిర్వహించే స్థలాలో, అతి ముఖ్యమైనదని అనాదిగా వస్తున్న నమ్మకం. ఫల్గు నదిలో వర్షాకాలంలో మాత్రమే నీరు నిండుగా వుంటుంది. ఇతర సమయంలో నదీ గర్భం బాహ్యంగా పొడిగా ఉంటుంది. సీతాదేవి ఈ నదిని శపించిందని అంటారు. నది మెట్లెక్కి పైకొస్తే విష్ణుపాదం ఆలయం, దానికి ఎదురుగా సీతా కుండ్ అని, సీతాదేవి తన మామగారికి పిండ దానము చేసిన ఒక చిన్న ఆలయం వున్నాయి. ఇంకా, అక్కడే ఒక భారీ వట వృక్షం (మర్రి వృక్షం), మరి కొన్ని ప్రదేశాలున్నాయి. అక్షయ వత్, విష్ణు పాదం ఆలయానికి సమీపంలో ఉంది. అలాగే మంగళగౌరి దేవాలయం కూడా వున్నాయి.

పిండ ప్రదానం చేసేవారిని ఫల్గు నదిలో స్నానం చేయమంటారు బ్రాహ్మణులు. కాని, వయసు రీత్యా, కాళ్లు అంతగా సహకరించలేని కారణాన, మేము మాత్రం, ప్రత్యామ్నాయంగా, నదిలోని పవిత్ర జలాలను బ్రాహ్మణుడి ద్వారా తెప్పించుకుని శిరస్సు మీద, శరీరం మీద చిలకరించుకున్నాం. బ్రాహ్మణులు, నది నుండి సుమారు 40 మెట్ల పైభాగాన, అందుబాటులో ఉన్న 48 వేదికలలో, ఏదైనా ఒక వేదికపై కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. బ్రాహ్మణుడు దొరకడం కొంచెం ఇబ్బందికరమే అని తెలిసినందున, మేము ఆ ఏర్పాట్లు ముందే చేసుకున్నాం. పిండ ప్రదానం కార్యక్రమం, హిందూ ధర్మ శాస్త్రం ప్రకారం, మరణించిన ఆత్మలకు శాంతిని కలిగించడానికి అనాదిగా వస్తున్న ఏకైక వైదిక మతపరమైన ఆధ్యాత్మిక ప్రక్రియ.

మాకు కేటాయించిన బ్రాహ్మణ పండిట్, కన్హయ్యన్ రావు పూర్వీకులు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు సరిహద్దు ప్రాంతానికి చెందినవారు. గత నాలుగైదు తరాలుగా గయలో స్థిరపడ్డారు. పిండ ప్రదానం కార్యక్రమం చేసేవారు ఏ ప్రాంతానికి చెందినవారో, ఆప్రాంతం నేపథ్యం వున్న బ్రాహ్మణుడే కార్యక్రమం నిర్వహించే ఆనవాయితీ వున్నదక్కడ. ఇతరులు జోక్యం చేసుకుంటే మధ్యలో ఇబ్బందులు తలెత్తిన సందర్భాలున్నాయట. కార్యక్రమానికి పూర్వరంగంలో తెలంగాణకు చెందిన పండిట్ ఒకరు, ఒక పుస్తకం తీసుకుని మాదగ్గరికి వచ్చి మా పేర్లన్నీ నమోదు చేసుకున్నారు. ఎందుకని ప్రశ్నిస్తే, భవిష్యత్తులో మా వంశీకులు ఎవరైనా వస్తే, వారి పూర్వీకులమైన మా వివరాలు తెలియచేయడానికని సమాధానం ఇచ్చాడు. మంత్రోచ్చారణల మధ్య కార్యక్రమం ఆరంభానికి ముందు, ఒకటి రెండు చుక్కలు తేనె కలిపిన అన్నం ఇచ్చి, చిన్న-చిన్న బంతుల ఆకారంలో 64 పిండాలను చేయించారు. పిండ ప్రదానం చేస్తున్నవారి మరణించిన తల్లి-తండ్రులతో ఆరంభించి, గోత్రనామాలతో, చేసేవారి పై మూడు తరాలవారికి తర్పణాలు ఇప్పిస్తాడు బ్రాహ్మణుడు. పిండ ప్రదానం చేస్తున్నవారికి సంబంధించి, మరణించిన దగ్గరి, దూరపు బంధువులకు, స్నేహితులకు కూడా అలానే చేయిస్తారు. జంతువులకు, పశు పక్ష్యాదులకు కూడా చేయించాడు బ్రాహ్మణుడు. గంటన్నర పైగా జరిగిన కార్యక్రమం పూర్తయిన తరువాత ఫల్గు నదిలో పిండాలను వదిలిపెట్టాలి. కాళ్లు సహకరించక పోయినా, వెంట ఉన్నవారి సహాయంతో మెట్లుదిగి, నదిలోకి వెళ్లి పిండాలను వదిలాం. తరువాత, విష్ణుపాదం, మంగళ గౌరి, అక్షయ వత్ కు వెళ్లి శాస్త్రోక్తంగా ఆచరించాల్సిన విధులను నిర్వహించి, శక్తి మేరకు బ్రాహ్మణుడికి పారితోషికం ఇచ్చి, గెస్ట్ హౌజ్ కు వెళ్లాం.

గెస్ట్ హౌజ్ లో మరోమారు స్నానం చేసి, భోజనాదులు ముగించుకుని, సుమారు నాలుగు గంటల ప్రాంతంలో బయల్దేరి, మధ్యలో ఒకటి-రెండు సార్లు టీ తాగడానికి ఆగి, రాత్రి తొమ్మిదిన్నర గంటల కల్లా వారణాశి గెస్ట్ హౌజ్ కు చేరుకున్నాం. మేము వెళ్లే సమయానికి ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అదే గెస్ట్ హౌజ్ లో బస చేస్తున్నప్పటికీ, మాకు కించిత్తు అసౌకర్యం కలగకుండా, సెక్యూరిటీ సిబ్బంది ఏరకమైన ఇబ్బంది కలగనీయకుండా, కార్లతోసహా లోపలికి వెళ్ళనిచ్చారు. స్నానపానాదులు ముగించుకుని, గెస్ట్ హౌజ్ వారు ఏర్పాటు చేసిన ఆహారం తీసుకుని, ఆ రాత్రికి విశ్రమించాం. (ఇంకా వుంది)



# బాలల దినోత్సవ కానుక 'బంతిపూలు' బాలల కథలు



బాల సాహిత్యమే ఇప్పుడు ముందుండి పిల్లల కోసమే చక్కటి కథలు, గేయాలు ,పాటలను విరివిగా ప్రాచుర్యంలోకి తెస్తుంది. బాలల కోసం రాసే సాహిత్యమే నిజమైన బాలసాహిత్యంగా చెప్పవచ్చు.బాలలన్న ,పూవులన్న చాలా ఇష్టపడే కవి, రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి గారు . వీరు నల్లగొండ జిల్లాకు చెందిన ,వృత్తిరీత్యా ఆంగ్ల ఉపాధ్యాయుడు. తనకు మాతృభాష మీద ఉన్న మమకారంతో ఎన్నో కథలను రాసి ,వాటికి పుస్తక రూపంలో శాశ్వతమైన రూపాన్ని ఇచ్చారు .

తాను కథలు రాయడమే కాకుండా విద్యార్థుల చేత కూడారచనలు చేయించడం తనకు "అందవేసిన విద్య "పువ్వులను చూస్తే మనసు ఉల్లాసం తో పరుగులు పెడుతుంది. అందులోను రంగురంగుల బంతి పువ్వులు వాటి వాసనలు మనల్ని మైమరిపిస్తాయి . మట్టి ముద్దలాంటి విద్యార్థులను వాసనలు వచ్చే బంతిపూల మాదిరిగా తీర్చిదిద్దిన కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి గారు రాసిన కథల సంపుటి" బంతిపూలు" .బాలల మీద తనకున్న అభిమానంతో నవంబర్ 14 ,బాలల దినోత్సవ సందర్భంగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడం అభినందనీయమే. ఇందులో ప్రతి ఒక్క కథ విద్యార్థులకు మాత్రమే కాకుండా పెద్దలకు కూడా ఉపయోగపడే విధంగా ఉన్నాయి.

బంధాలకు అనుబంధాలకు ప్రతీక బలగం. కుటుంబంలోని అన్నదమ్ములు అక్క చెల్లెలు అందరూ కలిసిమెలిసి ఉండాలననే చక్కటి సందేశంతో రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి "బడిలో బలగం"కథ ద్వారా విద్యార్థుల్లో బంధాలుబి అనుబంధాల విలువను, ఉమ్మడి కుటుంబం గొప్పతనాన్ని, కలిసి ఉంటే కలదు సుఖమనే గొప్ప సందేశాన్ని అందించే ప్రయత్నం చేశారు. మానవీయ విలువలు పడిపోతున్న నేటి కాలంలో విద్యార్థులలో మంచి పెంపొందించే విధంగా కథ రాయడం అభినందనీయం.

భవిష్యత్తులో జీవితం విలువ తెలుసుకొని మసలు కోవడమే గురువుకు ఇచ్చే గురుదక్షణ అనే సందేశం విషయాన్ని "ఉత్తాకులు" కథలో తెలియజెప్పే విధానం బాగుంది. రాలిపోయిన ఆకుల వల్ల మనకు ఎంతో లాభం ఉంది .వాటికి ఎంతో విలువ ఉంది. మరి మనిషి జీవితానికి ఎంత విలువ ఉండాలి? అనే ఆలోచనను పాఠకులకు రచయిత కలిగించాడు .ఇలాంటి కథలు తప్పనిసరిగా చదవాల్సినవే.

తన స్నేహితున్ని ప్రాణాలకు తెగించి తన చాకచక్యంతో, సమయస్ఫూర్తితో మహేష్, సురేష్ ను ఎలుగుబంటి బారి నుండి కాపాడడం స్నేహం విలువ గొప్పతనాన్ని చాటే విధంగా" మంచి ఫ్రెండ్" కథను మలిచాడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి గారు. ఈ కథను చదవడం ద్వారా ప్రతి ఒక్కరికి "సమయస్ఫూర్తి "అనేది తప్పనిసరిగా ఉండాల్సిందే అనే నీతి బోధపడుతుంది.

తల్లిదండ్రులకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతమని ,అదే కనీస బాధ్యత అని "అమ్మానాన్నల మధ్య ఆడపిల్ల" అనే కథలో మంచి విషయాన్ని రచయిత తెలియజేశారు. అంతేకాకుండా వృద్ధాప్యంలో ఆదుకోవాల్సిన కొడుకు అందనంత దూరంలో, గొప్ప స్థాయిలో ఉన్నాడు.అలాంటి కొడుకు ఉన్న ఒకటే లేకున్నా ఒకటే . "ఆడపిల్లలే నయం" అనే హితాన్ని బోధించాడు. ఇలాంటి కథను పిల్లలు మాత్రమే కాదు, పెద్దలు కూడా చదవాల్సిందే. ఇలాంటి కథలు అందరి చేత చదివించినట్లయితే తప్పనిసరిగా మార్పు వస్తుంది. మానవాళిని బ్రతికించే చెట్ల యొక్క త్యాగాన్ని తెలియజేసే చక్కటి కథ" ఆత్మ త్యాగం". చెట్లే ప్రగతికి మెట్లు .చెట్లు లేకుండా మానవజాతికి బతికు లేదు. అందరం మొక్కలను నాటి చెట్లను కాపాడుకుందాం. మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అనే మార్పును ప్రజల్లో తీసుకువచ్చిన కథ. ఈ కథ ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాలి అనే ఆలోచన పాఠక ప్రియులలో రచయిత కలిగించారు .వారు అభినందనీయులు.భయంతో ఎంత పెద్ద ఆపదనైనా తప్పించుకోవచ్చు అనే నీతిని "తన్నులు తిన్న" పెద్దపులి కథలో రచయిత తెలియజేశారు.

పుట్టినరోజు సందర్భంగా చాక్లెట్లు పంచడానికి బదులు పూల మొక్కలు నాటాలనే మంచి సందేశం" బంతిపూలు కథ"లో ఉంది .బంతి పువ్వులు చాలా అందంగా కనిపిస్తాయి.అంతేకాకుండా క్రిమి కీటకాలు , సూక్ష్మజీవులు ఇంట్లోకి రాకుండా కాపాడుతాయి. అందుకే ప్రతి ఒక్కరు పూల మొక్కలు నాటాలి అనే విషయాన్ని రమ్య మాటల ద్వారా రచయిత రమ్యంగా చెప్పించారు. ఇలా ఈ పుస్తకంలోని కథల గురించి చెప్పుకుంటూ పోతే రచయిత రాసిన ప్రతి ఒక్క కథ ఏదో ఒక సందేశాన్ని నీతిని అందించినవే . మొత్తం 21 కథలు ఉన్నాయి .ప్రతి కథకు చక్కటి చిత్రాన్ని జోడించి, ఆలోచింపజేసే విధంగా ఈ కథల సంపుటిని కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి గారు తీర్చిదిద్దారు .ఇలాంటి పుస్తకాలు మరెన్నో వారి కలం నుండి జాలు వారాలని కోరుకుంటూ, బాలలంటే ఎంతో ఇష్టపడే కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి గారు బాలల దినోత్సవం సందర్భంగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడం పిల్లల పట్ల వారికున్న ప్రేమాభిమానాలను తెలియజేస్తుంది. వారికి శతదా సహస్ర వందనాలు. ఈ సందర్భంగా రచయితకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేద్దాం

పుస్తక ముఖచిత్రం రంగురంగుల బంతిపూలతో చిన్నారుల కేరింతలతో ఆకర్షణీయంగా అందంగా తీర్చదిద్ద బడింది .మొత్తం పేజీల సంఖ్య73, పుస్తకం వెల: 60రూపాయలు

పుస్తక ప్రతులకు : కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి , శ్రీ సాయి నిలయం, ఇంటి నెంబర్ 5 బి11బి 236 /2, శాంతినగర్ ,నల్గొండ బి508001
చరవాణి :9441561655

**పుస్తక సమీక్షకులు: యాడవరం చంద్రకాంత్ గౌడ్, 9441762105**

# బాల సాహిత్యం.. వికాసం చెందాలి



నేటి బాలలే రేపటి పౌరులు అన్నది అందరికీ తెలిసిన విషయమే. అలాగే నేటి బాల సాహిత్యమే రేపటి భవిష్యత్తు సాహిత్యం అని, అదే బాలలకు రంగుల ప్రపంచం అవుతుందని కూడా అంగీకరించవలసి ఉన్నది. భూమి లోపల ఒక మంచి విత్తనము నాటకుండా మంచి ఫలాలను ఆశించనూలేం .అట్లాగే పిల్లలను కూడా అన్ని విధాలుగా తీర్చిదిద్ద కుండా మెరుగైన సమాజా న్ని ఊహించలేం . సుందరమైన భవిష్యత్తును నిర్మించడంలో బాల సాహిత్యం కీలకమైన పాత్ర వహిస్తుందనడంలో అతిశయోక్తి లేదు. అది బలంగా ఉంటేనే , దేశములోని బాలలందరికీ చేర గలిగితేనే నైతికమైన, విజ్ఞాన దాయకమైన సమాజము ఏర్పడగలదు. ఒకప్పుడు బాల్యం రంగుల మయంగా ఉండేది. పిల్లల్లో దాగి ఉన్న సామాజిక స్పృహ అంశాలను, సృజనాత్మకతను వెలికితీసే ఉద్దేశంతో బాల సాహిత్యము పూర్వ కాలం నుండి కూడా వివిధ గ్రంథాల్లో పరిఢవిల్లినట్లు తెలుస్తుంది. అయితే ఒకప్పుడు బాల సాహిత్యం పెద్దలు పిల్లల కోసం రాసిన సాహిత్యం గా ఉండేది. కానీ నేడు ఆ పరిస్థితి మారింది. పిల్లలే తమ సాహిత్యాన్ని తామే రాసుకుంటున్నారు. అందుకు పెద్దలు, ముఖ్యంగా ఉపాధ్యాయుల సహకారం మరువలేనిది. కథలు పాటలు, కవితలు, పొడుపు, కథలు, గేయాలు, పద్యాలు ఇలా ఒక్కటేమిటి? సకల సాహితీ ప్రక్రియల న్నింటిలోనూ తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. కేవలము రాయడమే కాదు, రాసిన వాటిని పుస్తక రూపమిచ్చి సాహితీ ప్రతినిధులుగా, రేపటి తరం కవులు, రచయితలుగా తామే నంటూ నిలబడే ప్రయత్నం చేస్తున్నారు. ఇది బాలసాహిత్యంలో గొప్ప మార్పుగా, శుభ పరిణామంగా భావించాలి.పూర్వకాలంలో పాల్కురికి సోమనా థుని బసవ పురాణంలోని బాల్యము వర్ణనలో బాలసాహిత్యంవుందని చెప్పవచ్చు. అలాగే నాచన సోమనాథుడు, శ్రీనాథుడు మొదలైన కవులు కూడా తమ తమ రచనల్లో పిల్లల ఆటలు, పాటలు వర్ణించారు. వేమన శతకము, సుమతీ శతకమువంటి తదితర శతకాలలో కూడా బాల సాహిత్య ఛాయలు కనిపిస్తాయి. మధ్యకాలంలో తెలుగు బాల సాహిత్యానికి కాశీ మజిలీ కథలు, పంచతంత్రం కథలు, బేతాళ కథలు దోహద పడ్డాయి. బుజ్జాయి, బాలమిత్ర, చందమామ మొదలగు ఎన్నో పత్రికలు కూడా బాలసాహిత్య అభివృద్ధికి దోహద పడ్డాయి. అయితే నేడు బాల సాహిత్యము జయహొా అన్నంతగా సముద్రమంత విస్తారంగా రావడం శుభసూచికం. అయితే ఇక్కడ ఒక విషయం గమనించాలి. పుట్టుకొస్తున్న బాల సాహిత్యమంతా పిల్లల దరి చేరడం లేదని ఒక విమర్శ కూడా ఉంది.

**పిల్లలంటే ఎవరు?** పిల్లలు అంటే...18 సంవత్సరాలలోపు వయసు ఉన్న వారని అర్థం.వారికి సొంత వ్యక్తిత్వం ఉంటుంది. వారికి కొన్ని కళలూ ఉం టాయి. పిల్లలు అన్నంక ఎగరడం, దూకడం, గంతులు వేయడం, లొల్లి చేయడం సర్వసాధారణమే. ఆ మాత్రం చేయకపోతే వాళ్ళు పిల్లలే కాదు. అది బాల్యమే కాదు. వెనకటి కాలంలో బాలలకు ఉమ్మడి కుటుంబాలు ఉన్నందున, అమ్మమ్మ, నానమ్మ, తాతయ్య మొదలైనవారు కథలు, పాటలు చెప్పేవారు. అంటే బాల్యం, బాల సాహిత్యం ఎంతో నిండుగా, కమ్మగా అనుభవించేవారు. క్రీ.శ. 1690లో ఇంగ్లాండ్ లో జాన్ లాక్, 1740లో ఫ్రాన్స్ లో రూసో తెచ్చిన విప్లవంతో పిల్లలను ప్రత్యేకంగా చూడటం , వారి ఆనందం కోసమే, అభివృద్ధి కోసమే బాల సాహిత్యం సృష్టించడం మొదలైంది. ఆ తదుపరి జర్మనీ దేశంలో గ్రీమ్ సోదరులు శ్రమకోర్చి పిల్లల కోసం విస్తృతంగా జానపద కథలను సేకరించి ప్రచురించాక బాలసాహిత్యానికి గట్టి పునాది పడింది. ప్రాచీన బాల సాహిత్యం ఎక్కువగా గేయ రూపంలో ఉండేదని చెప్పవచ్చు.


**– కోమటి రెడ్డి బుచ్చిరెడ్డి, 9441561655**

(మిగతా వచ్చేవారం)

## ముద్ర యోజనలో మహిళలకే ప్రాధాన్యం

సూక్ష్మ, చిన్నతరహా సంస్థలకు రుణాలను అందించడమే లక్ష్యంగా కేంద్రం తీసుకొచ్చిన ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకంలో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. రామేశ్వరంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మధ్యవర్తులు లేకుండా లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రామేశ్వరంలో ప్రధానమంత్రి స్వానిధి సే సమృాఎద్ధి స్కీమ్ కింద వీధి వ్యాపారులకు రుణం మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. రామేశ్వరంలో ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు 2,200 మందిని.. జిల్లాలో 5 వేల మందికి పైగా వీధి వ్యాపారులను గుర్తించామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వీధి వ్యాపారులను మున్సిపాలిటీ అధికారులు గుర్తించి ఈ పథక ప్రయోజనాలు పొందటంలో వారికి సాయపడాలన్నారు. జన్ ధన్, ఆధార్, మొబైల్ త్రయంతో నేరుగా లబ్ధిదారుల ఖాతాకే డబ్బులు బదిలీ చేయటం ద్వారా మధ్యవర్తులను తప్పించామని వెల్లడించారు. ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకం గురించి మాట్లాడుతూ.. మహిళా పారిశ్రామికవేత్తలకు బ్యాంకుల సాయంతో సులువుగా రుణాలు అందించడానికి దీన్ని ప్రవేశపెట్టినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 100 మంది లబ్ధి పొందితే వారిలో 60 మంది మహిళలే ఉన్నారని తెలిపారు. ప్రధానమంత్రి ముద్రా పథకం కింద మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సూక్ష్మ, చిన్నతరహా వ్యాపారం చేయాలనుకొనేవారికి ఆర్థిక చేయూతను అందించేందుకు రూ.10 లక్షల వరకు రుణాలు అందించేందుకు 2015 ఏప్రిల్ 8న ప్రధాని ఈ పథకాన్ని ప్రారంభించారు.

## నిక్కర్ 90వ వార్షికోత్సవం




న్యూఢిల్లీ, : నికాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఇమేజింగ్ టెక్నాలజీ లీడర్ అయిన నికాన్ కార్పొరేషన్ యొక్క 100% అనుబంధ సంస్థ, నిక్కర్ లెన్సును ప్రారంభించిన 90వ వార్షికోత్సవాన్ని జరుపుకోవడం గర్వంగా ఉంది. ఈ మైలురాయికి గుర్తుగా, నిక్కర్ వివిధ కార్యక్రమాల ద్వారా నిక్కర్ బ్రాండ్ గురించి మరింత బలోపేతం చేయడం మరియు అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. నికాన్ 90వ వార్షికోత్సవ లోగోను నిక్కర్ శాశ్వతమైన వారసత్వాన్ని స్మరించుకోనేలా రూపొందించింది. ఈ లోగో నిక్కర్ బ్రాండ్ ప్రారంభమైనప్పటి నుండి ఇమేజింగ్ చరిత్రలో వారి ముద్ర వేసిన లెన్స సిల్హౌట్లను అలాగే ప్రస్తుతం ఉన్న సింబాలిక్ లెన్సను ప్రదర్శిస్తుంది.

అదనంగా, లోగోలో ఎ స్టోరీ ఇన్ ఎవ్రీ లెన్స్ అనే సందేశం ఉంటుంది. ఈ పదబంధం అన్నినిక్కర్ లెన్సలో కనిపించే ప్రత్యేక లక్షణాలు మరియు ఆలోచనాత్మకమైన అంకితభావాన్ని, అలాగే చరిత్రను భద్రపరుచుకుంటూ మరియు ప్రజల హృాఎదయాలను ప్రతిధ్వనించే కథలను చెప్పేటప్పుడు విలువైన క్షణాలను సంగ్రహించే శక్తిని తెలియజేస్తుంది.

నిక్కర్ లెన్స విలువ మరియు నాణ్యతను హైలైట్ చేసే చిన్న వీడియోల శ్రేణి, అలాగే అవి ప్రారంభించిన విజయాలు కూడా విడుదల చేయబడతాయి.

## దేశీయ స్టాక్‌మార్కెట్లపై డీఐఐల పట్టు



హైదరాబాద్ : దేశీయ స్టాక్ మార్కెట్పై దేశీయ సంస్థాగత మదుపర్ల (డీఐఐ) పట్టు పెరుగుతోంది. దీర్ఘకాలంగా దేశీయ మార్కెట్పై విదేశీ సంస్థాగత మదుపర్ల (ఎఫ్ఐఐ) ప్రభావం ఉండేది. ఎఫ్ఐఐలు షేర్లను కొనుగోలు చేస్తే మార్కెట్ పెరగడం, విక్రయిస్తే తగ్గడం జరిగేది. ప్రస్తుత ఆ పరిస్థితులు మారిపోయాయని.. డీఐఐలు దేశీయ సూచీలకు దిశానిర్దేశం చేయగలుగుతున్నారని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఎఫ్ఐఐల ఈక్విటీ ఏయూఎం (అసెట్స్ అండర్ మేనేజ్మెంట్) ప్రస్తుతం దాదాపు 58,600 కోట్ల డాలర్లు (దాదావు రూ.48.63 లక్షల కోట్లు) ఉంటే.. డీఐఐలు నిర్వహిస్తున్న ఈక్విటీ ఆస్తులు దాదావు 58,000 కోట్ల డాలర్లకు చేరాయి. రెండేళ్లలో ఎఫ్ఐఐలు, డీఐఐల నిర్వహిస్తున్న ఈక్విటీ ఏయూఎంల మధ్య వ్యత్యాసం 14,000 కోట్ల డాలర్ల మేరకు తగ్గింది. గత ఏడాదిన్నర కాలంలో దేశీయ ఈక్విటీ మార్కెట్లో డీఐఐలు 3,900 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెడితే.. ఎఫ్ఐఐలు 2,400 కోట్ల డాలర్లను ఉపసంహ రించుకున్నారు. ఎఫ్ఐఐల విక్రయాలతో నిఫ్టీ 50 సూచీ పడిపోతున్నప్పుడు డీఐఐల పెట్టుబడులు అండగా నిలుస్తున్నాయి.

**ఇన్వెస్ట్మెంట్లు ఎందుకు పెరిగాయంటే..**

మార్కెట్లో పెరుగుతున్న మ్యూచువల్ ఫండ్స్, పెన్షన్ ఫండ్స్, ఇన్సూరెన్స్ స్కీమ్స్ డిస్కౌంట్ బ్రోకర్ల కారణంగా దేశీయ మార్కెట్లో సంస్థాగత, రిటైల్ ఇన్వెస్ట్మెంట్లు ఆకర్షణీయంగా పెరుగుతున్నాయి. 2011లో దేశ జనాభాలో ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడులు పెడుతున్న వారు 1.3 శాతం ఉంటే 2023 నాటికి అది 3 శాతానికి పెరిగింది. అయితే.. ఇది అమెరికాతో పోలిస్తే చాలా తక్కువ. అమెరికాలో జనాభాలో 55 శాతం మంది మార్కెట్లో పెట్టుబడులు పెడుతున్నారు. అందువల్ల భవిష్యత్తులో దేశీయ ఈక్విటీ మార్కెట్లో దేశీయ పెట్టుబడులు మరింతగా పెరగడానికి వీలుందని చెబుతున్నారు.

**చిన్న షేర్లపై దృాష్టి..**

షేర్ల కొనుగోలులో ఎఫ్ఐఐ, డీఐఐల మధ్య భిన్నమైన ధోరణి కనిపిస్తోంది. పెద్ద కంపెనీల (మార్కెట్ క్యాపిటలైజేషన్) షేర్లను ఎఫ్ఐఐలు విక్రయిస్తుంటే.. చిన్న షేర్లను డీఐఐలు కొనుగోలు చేస్తున్నారు. 2023 ప్రారంభం నుంచి దాదావు నిఫ్టీ 50 సూచీ 6.8 శాతం పెరిగితే.. మిడ్క్యాప్ 100 సూచీ 30 శాతం, స్మాల్ క్యాప్ 100 సూచీ 40 శాతం పెరిగాయి.

**క్షీణత ఎందుకంటే..**

అమెరికాలో అధిక వడ్డీ రేట్లు, రూపాయితో డాలర్ బలపడడం వంటి అంశాలు కారణంగా భారత్ స్టాక్ మార్కెట్ నుంచి ఎఫ్ఐఐ నిధులను ఉపసంహరించుకుంటున్నాయి. అమెరికా మార్కెట్లో వడ్డీ రేట్లు పెరిగితే.. రుణాలు తీసుకుని భారత మార్కెట్లో పెట్టుబడులు పెట్టడానికి ఎఫ్ఐఐలకు కష్టం అవుతుంది. కాగా యూఎస్ ట్రెజరీ ప్రతిఫలం పదహారేళ్ల గరిష్ఠ స్థాయి 5 శాతానికి చేరింది. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితేనే మళ్లీ ఎఫ్ఐఐల ఫండ్స్ దేశీయ మార్కెట్లోకి అకర్షణీయంగా వచ్చే వీలుంది.

## ఇకపై ప్రతి కారులోనూ ఎడాస్ మస్ట్



భారతదేశంలో నేడు రోడ్డు ప్రమాదాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దీనిని నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం వాహనాల్లో 'అడ్వాన్స డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్' (గ్రా)ను తప్పనిసరి చేయాలని ఆలోచిస్తోంది. దీని ద్వారా రోడ్డు భద్రతను పెంపొందించడానికి, రోడ్డు ప్రమాదాలను వీలైనంత వరకు తగ్గించడానికి వీలవుతుందని భావిస్తోంది. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఇప్పటికే కొన్ని నిర్దిష్ట ఫోర్-వీలర్ వాహనాల్లో 'మూవింగ్ ఆఫ్ ఆన్ఫర్మేషన్ సిస్టమ్' ను ఇన్స్టాల్ చేయాలని ప్రతిపాదించింది. పాసింజర్, వాణిజ్య వాహనాలు రెండింటిలోనూ ఈ ను ఇన్స్టాల్ చేయాలని స్పష్టం చేస్తోంది. ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం! సాధారణంగా అతివేగంగా వచ్చే వాహనాల వల్ల పాదచారులు, సైక్లిస్టులు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతుంటారు. దీనిని నివారించేందుకే కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ.. వాహనాల్లో ను తప్పనిసరిగా ఇన్స్టాల్ చేయాలని ప్రతిపాదిస్తోంది. వాస్తవానికి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ ఇప్పటికే దీనికోసం ఒక ముసాయిదాను తయారు చేసింది. దీని ప్రకారం, మూవింగ్ ఆఫ్ ఆన్ఫర్మేషన్ సిస్టమ్'అనేది వాహనం సమీపంలోని పాదచారులు, సైక్లిస్ట ఉనికిని డ్రైవర్కు తెలియజేస్తుంది. దీనితో డ్రైవర్ వేగం తగ్గించి, వాహనాన్ని నడపడానికి వీలవుతుంది. ఫలితంగా ప్రమాదాలు చాలా వరకు తగ్గే అవకాశం ఉంటుంది. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ రూపొందించిన ముసాయిదా.. ఆటోమోటివ్ పరిశ్రమ ప్రమాణాలను నిర్దేశిస్తోంది. పాదచారులు, సైక్లిస్టు లాంటి వల్నరబుల్ రోడ్ యూజర్స్ భద్రత కోసం.. సంప్రదాయంగా వాహనాల్లో పలు అద్దాలు ఏర్పాటుచేస్తారు. వీటిని వల్ల డ్రైవర్ తమ వాహనం వెనుక వస్తున్న వాహనాలను గుర్తించగలుగుతాడు. అయితే ప్రస్తుత కాలంలో వాహనాల రద్దీ పెరగడం సహా అతివేగం వల్ల.. రోడ్డు ప్రమాదాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అందుకే వాహన ప్రమాదాలను నివారించేందుకు అధునాతన డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (గ్రా)ను వాహనాల్లో అమర్చాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. దీని వల్ల భారీ స్థాయిలో వాహన ప్రమాదాలు నివారించడానికి వీలవుతుందని భావిస్తోంది.

## ప్రభుత్వ బ్యాంకులకు కేంద్రం హెచ్చరిక

యూకో బ్యాంక్ సంఘటన నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. డిజిటల్ కార్యకలాపాల విషయంలో బ్యాంకులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ రంగ బ్యాంకలకు సూచించింది. ఇటీవలే యూకో బ్యాంక్ ఐఎంపీఎస్ లో లోపం కారణంగా పలువురు కస్టమర్ల ఖాతాలోకి రూ.820 కోట్ల మేర జమ అయిన సంగతి తెలిసిందే. ఈ విషయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అది సాంకేతికలోపమా? లేక సైబరి దాడి జరిగిందా అనేది తెలియలేదు. ఈ క్రమంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు తమ డిజిటల్ ఆపరేషన్స్, సిస్టమ్ను ఓసారి సమీక్షించుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచించింది. అలాగే తమ సైబర్ సెక్యూరిటీ భద్రతను చెక్ చేసుకుని మరింత పరిష్ఠ పరుచుకోవాలని సూచించినట్లు ఆర్థిక శాఖ వర్గాలు వెల్లడించాయి.

బ్యాంకులు నిఘాను పెంచాలని సూచించింది కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ. భవిష్యత్తులో ఎదురయ్యే సైబర్ దాడుల ముప్పును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వ బ్యాంకులకు సూచించింది. ఈ విషయంపై ఆర్థిక మంత్రిత్వ శాఖతో పాటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సైతం ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే ఉన్నాయి. ఫైనాన్షియల్ సెక్టార్లో డిజిటలైజేషన్ పెరుగుతున్న క్రమంలో ఈ మేరకు బ్యాంకులకు సూచనలు చేస్తున్నాయి.

**యూకో బ్యాంకులో ఏం జరిగింది?**

గత వారంలో కోల్కతా ప్రధాన కేంద్రంగా పని చేస్తున్న యూకో బ్యాంకు కస్టమర్ల ఖాతాల్లోకి ఇమిడియెట్ పేమెంట్స్ సర్వీసెస్ () ద్వారా పొరపాటున రూ.820 కోట్లు జమ అయినట్లు బయటకు వచ్చింది. నవంబర్ 10 నుంచి 13వ తేదీల మధ్య ఈ విషయాన్ని బ్యాంక్ గుర్తించింది. ఐఎంపీఎస్లో టెక్నికల్ ఇష్యూ కారణంగా ఇతర బ్యాంకులకు చెందిన పలువురు కస్టమర్లు నిర్వహించిన ఐఎంపీఎస్ ట్రాన్సాక్షన్లతో బ్యాంకుకు చెందిన వేరే ఖాతాదారులకు




నగదు జమైనట్లు యూకో బ్యాంక్ తెలిపింది. ఐఎంపీఎస్ అనేది రియల్ టైమ్ ఇంటర్బ్యాంక్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్ఫర్ సిస్టమ్. నేరుగా ఖాతాల మధ్య నిధులు ట్రాన్స్ఫర్ అవుతుంటాయి.

**రూ.649 కోట్లు రికవరీ..**

రూ.820 కోట్లు వివిధ ఖాతాల్లో జమ అయినట్లు గుర్తించిన యూకో బ్యాంక్ వెంటనే ఆయా అకౌంట్లను ఫ్రీజ్ చేసినట్లు తెలిపింది. ఇప్పటి వరకు 79 శాతం అంటే రూ.649 కోట్లు రికవరీ చేసినట్లు ప్రకటించింది. అయితే, ఇది మానవ తప్పిదం కారణంగా ఏర్పడిన టెక్నికల్ ప్రాబ్లమా? లేగా హ్యాకింగ్ జరిగిందా? అనే విషయంపై బ్యాంక్ ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే, ఈ విషయంపై సంబంధిత విభాగానికి ఫిర్యాదు చేసినట్లు అధికారులు తెలిపారు.

## మెటావర్స్‌లో బిట్స్ పిలానీ విల్వ్ స్నాతకోత్సవం

హైదరాబాద్ : బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ , పిలానీ యొక్క వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్రోగ్రామ్స్ విభాగం స్నాతకోత్సవాన్ని నిర్వహించింది, దీనిలో 7514 మంది వర్కింగ్ ప్రొఫెషనల్స్ 26 విభిన్న డిగ్రీ ప్రోగ్రామ్లలో డిగ్రీలు) అందుకున్నారు. . హైదరాబాద్ క్యాంపస్లో ఏర్పాటు చేసిన ఈ స్నాతకోత్సవంలో దాదావు 900 మంది వర్కింగ్ ప్రొఫెషనల్స్, వారి ప్రియమైన వారితో కలిసి పాల్గొని, వ్యక్తిగతంగా డిగ్రీలు అందుకున్నారు, వేలాది మంది ఇతరులు తమ డిగ్రీలను దాదావు వాస్తవిక మరియు లీనమయ్యే వాతావరణంలో విప్లవాత్మక మెటావర్స్ టెక్నాలజీ ద్వారా అందుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సైయంట్ వ్యవస్థాపక చైర్మన్ బోర్డు సభ్యుడు మరియు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ బివిఆర్ మోహన్ రెడ్డి గ్రాడ్యుయేట్లందరికీ తన హృాఎదయపూర్వక అభినందనలు తెలిపారు. జీవితకాల అభ్యాసం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు మరియు గ్రాడ్యుయేట్లు తమ లక్ష్యాల పట్ల ధైర్యంగా ఉండాలని, సామాన్యతతో స్థిరపడకుండా, శ్రేష్ఠత కోసం నిరంతరం కృాఎషి చేయటం లక్ష్యంగా పెట్టుకోవాలని కోరారు.

పద్మభూషణ్ అవార్డు గ్రహీత, బిట్స్ పిలానీ, ఛాన్సలర్, డాక్టర్ కుమార్ మంగళం బిర్లా, తన ప్రత్యేక సందేశం ద్వారా, తమ కలలుకనే ధైర్యం కలిగివుండాలని గ్రాడ్యుయేట్లని , మార్పును సాధించాలని ప్రోత్సహించారు. తమ అవిశ్రాంత ప్రయత్నాల ద్వారా మంచి మైలురాళ్లను సంపాదించినందుకు వారిని అభినందించారు. సీనియర్ నాయకత్వ బృాఎందం, సెనేట్, అధ్యాపకులు మరియు బిట్స్ పిలానీకి చెందిన సిబ్బంది (గ్రాడ్యుయేట్ల విజయానికి కీలకపాత్ర పోషించారు లేదా వారి సంబంధిత సామర్థ్యాలలో వారికి మద్దతు ఇచ్చారు) మొత్తం కాన్వకేషన్ అనుభవాన్ని మరింత చిరస్మరణీయంగా మార్చడంలో సహాయపడిందన్నారు.

బిట్స్ పిలానీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. రాంగోపాల్ రావు గ్రాడ్యుయేట్లకు తమ అభినందన సందేశంలో మాట్లాడుతూ ఐటి ఐటిఈఎస్ , తయారీ, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్, బిఎఫ్ఎస్ఐ, ఫార్మా హెల్త్కేర్, ఆటోమోటివ్ మరియు ఎనర్జీ వంటి రంగాల డైనమిక్ అవసరాలను తీర్చడంలో విద్యపై మెరుగైన దృాఎష్టి పెట్టడం యొక్క ఆవశ్యకతను నొక్కిచెప్పారు. వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్




ప్రోగ్రామ్ల నుండి గ్రాడ్యుయేట్లు సంపాదించిన జ్ఞానాన్ని వారి స్వంత కెరీర్లు మరియు సంస్థలకు ప్రయోజనం చేకూర్చడానికి ఉపయోగించడమే కాకుండా, నిజమైన దేశ నిర్మాణ ప్రయత్నాలకు సహకరించడంలో కీలక పాత్ర పోషిస్తారని ఆయన వెల్లడించారు.

బిట్స్ పిలానీకి చెందిన ఆఫ్-క్యాంపస్ ప్రోగ్రామ్లు ఇండస్ట్రీ ఎంగేజ్మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ . సుందర్ తన కాన్వొకేషన్ ప్రసంగంలో మాట్లాడుతూ, ఇప్పుడు 43 సంవత్సరాలుగా, 114,000 కంటే ఎక్కువ మంది వర్కింగ్ ప్రొఫెషనల్స్ బిట్స్ పిలానీ యొక్క అత్యంత ప్రశంసలు పొందిన వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్రోగ్రామ్లను ఉపయోగించుకున్నారు. కంప్యూటర్ సైన్స్ మరియు ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, కోర్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ లేదా మేనేజ్మెంట్ డొమైన్లలో ఏదైనా సరే, వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ స్పేస్లో అగ్రగామి సంస్థగా మా కీలక ప్రయత్నం, వృాఎత్తి నిపుణులతో సమర్థవంతమైన భాగస్వామ్యం ద్వారా వారి అభ్యాస అనుభవాలను నిరంతరం మెరుగుపరచడం. వృాఎత్తి నిపుణులు ఈ పర్యావరణ వ్యవస్థలో ప్రధాన భాగం కావడంతో, ఈ రోజు వారి గ్రాడ్యుయేషన్ సందర్భంగా ఆకర్షణీయమైన మరియు అనుకూలీకరించిన అభ్యాస అనుభవాలను రూపొందించడంలో మరియు అందించడంలో మాకు సహాయం చేయడంలో వారి నిరంతర ప్రయత్నాలకు నేను వారిని అభినందించాలనుకుంటున్నాను...' అని అన్నారు

## టీసీఎస్.. ఇన్ఫీలకు భారీగా లబ్ధి..




దేశీయ స్టాక్ మార్కెట్లలో గత వారం జరిగిన ట్రేడింగ్లో టాప్-10 సంస్థల్లో ఏడు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,50,679.28 లక్షల కోట్లు పెరిగింది. వాటిల్లో ఐటీ దిగ్గజాలు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్ భారీగా లబ్ధి పొందాయి. గత వారం బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 890.5 పాయింట్లు (1.35 శాతం) లబ్ధి పొందింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్యూఎల్), ఐటీసీ, భారతీ ఎయిర్ టెల్ లబ్ధి పొందాయి. మరోవైవు ఐసీఐసీఐ బ్యాంక్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), బజాజ్ ఫైనాన్స్ నష్టాలను చవి చూశాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.62,148.99 కోట్ల లబ్ధితో 12,81,637.63 కోట్లకు చేరుకున్నది. ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.28,616. 98 కోట్లు వుంజుకుని రూ.5,96,681.75 కోట్ల వద్ద స్థిర పడింది. రిలయన్స్ ఎం-క్యాప్ రూ.28, 111. 41 కోట్ల లబ్ధితో రూ.15,93,893.03 కోట్ల వద్ద నిలిచింది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.11,136.61 కోట్ల లబ్ధితో రూ.11,42, 215.81 కోట్ల వద్ద ముగిసింది. హిందూస్థాన్ యూనీ లివర్ ఎం-క్యాప్ రూ.10,032.75 కోట్ల లాభంతో రూ.5,94,317.36 కోట్లకు చేరుకున్నది. భారతీ ఎయిర్ టెల్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.6,828.74 కోట్ల లబ్ధితో రూ.5,32,585.63 కోట్ల వద్ద ముగిసింది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.3,803.8 కోట్లు వుంజుకుని రూ.5,47,808. 43 కోట్ల వద్ద స్థిర పడింది. మరోవైవు భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.14,502.5 కోట్ల నష్టంతో రూ.5,02,589. 52 కోట్లతో సరిపెట్టుకున్నది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.11.,308.97 కోట్ల పతనంతో రూ.6,46,254.41 కోట్ల వద్ద ముగిసింది. బజాజ్ ఫైనాన్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,973.68 కోట్ల నుంచి రూ.4,46,169.40 కోట్లకు పడిపోయింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో రిలయన్స్ అత్యంత విలువైన కంపెనీగా నిలిచింది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, హిందూస్థాన్ యూనీ లివర్, ఐటీసీ, భారతీ ఎయిర్ టెల్, భారతీయ స్టేట్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ నిలిచాయి.

## స్థిరంగా బంగారం ధరలు

ప్రపంచవ్యాప్తంగా పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. పండుగలు, వివాహాది శుభకార్యాలు, ప్రత్యేక సందర్భాల్లో బంగారం, వెండిని ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు. అందుకే అందరి దృాఎష్టి బంగారం, వెండి ధరలపై ఉంటుంది. అయితే, అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం పసిడి, వెండి ధరల్లో మార్పులు, చేర్పులు చోటుచేసుకుంటుంటాయి. కొన్నిసార్లు ధరలు పెరిగితే.. మరికొన్నిసార్లు తగ్గుతూ వస్తుంటాయి. తాజాగా.. బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతుండగా.. వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. ఆదివారం (నవంబర్ 19) ఉదయం వరకు నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.55,550 ఉంటే.. 24 క్యారెట్ల పది గ్రాముల ధర రూ.61,690 గా ఉంది. వెండి కిలో ధర రూ.500 మేర తగ్గి.. 76,000 లుగా



కొనసాగుతోంది. దేశంలోని ప్రధాన నగరాలు, తెలుగు రాష్ట్రాల్లో పసిడి, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..

**ప్రధాన నగరాల్లో బంగారం ధరలు..**

దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,700 ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.61,790 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం రూ.56,550, 24 క్యారెట్ల ధర రూ.61,690, కోల్కతాలో 22 క్యారెట్ల ధర రూ.56,550, 24 క్యారెట్లు రూ.61,690 ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.57,000, 24 క్యారెట్ల ధర రూ.62,180, బెంగళూరులో 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,550, 24 క్యారెట్ల ధర రూ.61,690, కేరళలో 22 క్యారెట్ల ధర రూ.56,550, 24 క్యారెట్ల ధర రూ.61,690 గా ఉంది.

**తెలుగు రాష్ట్రాల్లో రేట్లు..**

హైదరాబాద్లో 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.56,550 ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.61,690 గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.56,550, 24 క్యారెట్ల ధర రూ.61,690 గా ఉంది.

**వెండి ధరలు..**

ఢిల్లీలో వెండి కిలో ధర రూ.76,000 గా ఉంది. ముంబైలో రూ.76,000 ఉండగా.. చెన్నైలో రూ.79,000, బెంగళూరులో రూ.72,250 ఉంది. కేరళలో రూ.79,000, కోల్కతాలో రూ.76,000 లుగా ఉంది. హైదరాబాద్లో వెండి కిలో ధర రూ.79,000, విజయవాడలో రూ.79,000, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ.79,000 లుగా ఉంది.

## వచ్చేవారం ఐదు ఐపీఓలు..

### రూ.7,300 కోట్ల సమీకరణ




ఐపీఓ మార్కెట్ వచ్చేవారం బిజీగా ఉండనుంది. ఐదు కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వస్తున్నాయి. మదుపర్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్న టాటా టెక్, ప్రభుత్వ రంగ ఐఆర్ఈడీఏ సహా మరో మూడు కంపెనీలు రూ.7,300 కోట్ల సమీకరణకు సిద్ధమయ్యాయి. ఈ ఏడాది ప్రథమార్థంలో ఇప్పటి వరకు 31 కంపెనీలు ఐపీఓ కి వచ్చాయి. రూ.26,300 కోట్లు సమీకరించాయి. క్రితం ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 26 శాతం తగ్గుదల నమోదైంది. 2022- 23 తొలి ఆరు నెలల కాలంలో 14 ఐపీఓ లు రూ.35,456 కోట్లు సమీకరించాయి. అయితే, ఈ ఏడాది ద్వితీయార్థంలో మాత్రం చాలా కంపెనీలు మంచి ధర వద్ద పబ్లిక్ ఇష్యూకి వస్తున్నాయని ఆనంద్ రాఠీ అడ్వైజర్స్ ప్రతినిధి ప్రశాంత్ రావ్ తెలిపారు.

ఐఆర్ఈడీఏ: ప్రభుత్వ రంగ ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ ఏజెన్సీ ఐపీఓ నవంబర్ 21న ప్రారంభం కానుంది. నవంబర్ 23న ముగుస్తుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.30- 32గా నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద రూ.2,150 కోట్లు సమీకరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు నవంబర్ 20న ఐపీఓ ప్రారంభమవుతుంది. కొత్తగా 40.31 కోట్ల షేర్లను జారీ చేస్తోంది. దీంతో రూ.1,290 కోట్ల సమీకరణ జరగనుంది. మరో రూ.860 కోట్లు విలువ చేసే 26.88 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉంచనుంది. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను కంపెనీ భవిష్యత్ మూలధన అవసరాలు, రుణ మంజూరుకు వినియోగించనుంది.

టాటా టెక్: మదుపర్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్న టాటా టెక్ ఐపీఓ నవంబరు 22న ప్రారంభమై 24న ముగియనుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.475-500గా నిర్ణయించింది. ఈ లెక్కన అత్యధిక ధర వద్ద కంపెనీ రూ.3,042 కోట్లు సమీకరించనుంది. రిటైల్ మదుపరులు కనీసం 30 షేర్లను కొనాలని నిబంధన విధించింది. దీని ప్రకారం గరిష్ఠ ధర వద్ద కనీసం రూ.15 వేలు పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ఈ ఐపీఓ లో 6.08 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద టాటా టెక్ అందుబాటులో ఉంచుతోంది.

ఫ్లెయిర్ రైటింగ్: పెన్నుల తయారీ కంపెనీ ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.. రూ.593 కోట్లు సమీకరించే లక్ష్యంతో ఐపీఓకు వస్తోంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.288-304గా నిర్ణయించింది. నవంబర్ 22న ఐపీఓ సబ్స్క్రిప్షన్ ప్రారంభమై 24న ముగియనుంది. ఐపీఓలో రూ.292 కోట్లకు సమానమైన ఈక్విటీ షేర్లను కొత్తగా జారీ చేయనున్నారు. మరో రూ.301 కోట్లకు సమానమైన షేర్లను ప్రమోటర్లు విక్రయించనున్నారు.

ఫెడ్బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్: రూ.1,092 కోట్ల సమీకరణ లక్ష్యంతో ఫెడరల్ బ్యాంక్ అనుబంధ సంస్థ ఫెడ్బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఐపీఓకి వస్తోంది. ఈ ఐపీఓ నవంబర్ 22న ప్రారంభమై 24న ముగియనుంది. ధరల శ్రేణి రూ.133- 140. రూ.660 కోట్లు విలువ చేసే కొత్త షేర్లతో పాటు రూ.492 కోట్లు విలువ చేసే షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉన్నాయి. మదుపర్లు కనీసం రూ.14,980 పెట్టుబడితో 107 షేర్లు కొనాల్సి ఉంటుంది.

గాంధార్ ఆయిల్ రిఫైనరీ: గాంధార్ ఆయిల్ రిఫైనరీ ఇండియా ఐపీఓ నవంబర్ 22న ప్రారంభమై 24న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.160- 169. మదుపర్లు రూ.14,872తో కనీసం 88 షేర్లు కొనాలి. మొత్తం రూ.500 కోట్లు సమీకరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. రూ.302 కోట్లకు సమానమైన తాజా షేర్లతో పాటు 198 కోట్లు విలువ చేసే షేర్లను ప్రమోటర్లు ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయిస్తున్నారు.

## ఆస్తులు అమ్ముకుంటున్న ప్రియాంక చోప్రా



ఇటు బాలీవుడ్లో, అటు హాలీవుడ్లో.. తన నటన, ముఖ్యంగా తన వ్యక్తిత్వంతో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది ప్రియాంక చోప్రా . 2018లో నిక్ జోనాస్తో వివాహం జరిగిన తర్వాత, ప్రియాంక లాస్ ఏంజిల్స్కు మకాం మార్చింది. ప్రస్తుతం ఈ జంట, వారి కుమార్తె మాల్టీ మేరీ చోప్రా జోనాస్తో కలిసి నివసిస్తోంది.

**రూ. 6 కోట్లకు రెండు డీల్స్**

నేషనల్ మీడియా రిపోర్ట్స్ ప్రకారం, హాలీవుడ్లో ఎంగేజ్మెంట్స్ నేపథ్యంలో, ఇండియాలోని ఆస్తులను ప్రియాంక అమ్ముతోంది. ముంబైలోని పోష్ ఏరియా అయిన అంధేరీ శివారులో ఉన్న రెండు అపార్ట్మెంట్ పెంట్హౌస్లను.. దర్శకుడు, నిర్మాత స్క్రీన్ రైటర్ అభిషేక్ చౌబేకి రూ. 6 కోట్లకు విక్రయించింది. మనీ కంట్రోల్లో రిపోర్ట్ నివేదిక ప్రకారం, రెండు ఫ్లాట్ల మొత్తం విస్తీర్ణం 2,292 చదరవు అడుగులు. ఈ సేల్ డీల్ అక్టోబర్ నెలలో జరిగింది.

లోఖండ్వాలాలోని కరణ్ అపార్ట్మెంట్ టవర్లో, 9వ అంతస్తులో ఉన్న ఈ రెసిడెన్షియల్ ఫ్లాట్స్ అమ్మకాలను ప్రియాంక తల్లి మధు చోప్రా చూసుకున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 23, 25 తేదీల్లో వాలాదేవీలు జరిగాయి. ఫ్లాట్లను కొన్న చౌబే, మొత్తం స్టాంప్ డ్యూటీ ఛార్జీలుగా రూ. 36 లక్షలు చెల్లించారు. మొదటి పెంట్హౌస్ 860 చదరవు అడుగుల విస్తీర్ణంలో ఉంది, దాని రేటు రూ. 2.25 కోట్లు. రెండో పెంట్హౌస్ 1,432 చదరవు అడుగుల విస్తీర్ణంలో ఉంది, దాని రేటు రూ.3.75 కోట్లు. రెండూ కలిపి రూ. 6 కోట్ల డీజ్ జరిగింది. అంతకుముందు ఏప్రిల్లోనూ రూ. 7 కోట్ల ఆస్తిని ప్రియాంక అమ్మింది. లోఖండ్వాలాలోని ఒక కమర్షియల్ ప్రాపర్టీని, 2021లో, దంత వైద్య దంపతులకు ఈ యాక్ట్రెస్ అద్దెకు ఇచ్చింది. 465 చదరవు అడుగుల టెర్రస్తో కలిసి మొత్తం 1,781 చదరవు అడుగుల కార్పెట్ ఏరియాతో ఉన్న ఆ ఆఫీస్ స్పేస్ కోసం నెలకు రూ.2.11 లక్షల చొప్పున ప్రియాంక వసూలు చేసింది. ఆ తర్వాత, ఈ ఏడాది ఏప్రిల్లో వారికే రూ.7 కోట్లకు విక్రయించింది.

**ప్రియాంక చేతిలో ఉన్న ప్రాజెక్టులు**

ప్రస్తుతం, 'హెడ్స్ ఆఫ్ స్టేట్'లో నటించేందుకు ప్రియాంక చోప్రా సిద్ధంగా ఉంది. 'సిటాడెల్ 2' కూడా లిస్ట్లో ఉంది. ఇవి కాకుండా, అలియా భట్ కత్రినా కైఫ్తో కలిసి, ఫర్హాన్ అక్తర్ 'జీ లే జరా'లో నటిస్తోంది. నటుడు రణవీర్ సింగ్కూడా, గత వారం, ముంబైలో ఒక భారీ ప్రాపర్టీ డీల్ కుదుర్చుకున్నాడు. ముంబైలోని గోరేగావ్ ప్రాంతంలో ఉన్న తన రెండు అపార్ట్మెంట్ ఫ్లాట్లను విక్రయించాడు. ఆ రెండు ఫ్లాట్ల ఖరీదు రూ.15.25 కోట్లు. ఈ రెండు ఫ్లాట్లు ఒబెరాయ్ రియాల్టీ ప్రాజెక్ట్ ఒబెరాయ్ ఎక్స్క్విజిట్లో భాగం. ఈ డీల్ కోసం స్టాంప్ డ్యూటీగా రూ.45.75 లక్షలు చెల్లించారు.


సూర్య
హైదరాబాద్
సోమవారం
20 నవంబర్ 2023


## మరోసారి రఫ్ఫాడించిన రోహిత్

అహ్మదాబాద్ : అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఆదివారం జరిగిన 2023 వరల్డ్ కప్ టోర్నమెంట్ ఫైనల్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మరొక సారి అదరగొట్టాడు. అతను కేవలం 31 బంతుల్లోనే 47 పరుగులు చేశాడు. మరొక సారి దూకుడు మంత్రంగానే రోహిత్ శర్మ ఇన్నింగ్స్ సాగింది. ఈ ఇన్నింగ్స్‌తో రోహిత్ శర్మ కొన్ని రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. కెప్టెన్‌గా ప్రపంచ కప్ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా రోహిత్ నిలిచాడు. ఈ ప్రపంచ కప్ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన కెప్టెన్‌గా రోహిత్ నిలిచాడు. అతను 11 మ్యాచ్‌లలో మొత్తం 597 పరుగులు చేశాడు. దీంతో 48 ఏళ్ల ప్రపంచ కప్ చరిత్రలో ఒక ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన కెప్టెన్‌గా హిట్‌మ్యాన్ చరిత్ర సృష్టించాడు. అంతే కాదు. ఈ రికార్డులో న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్, శ్రీలంక మాజీ కెప్టెన్ మహేల జయవర్ధనే, ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్, ఆరోన్ ఫించ్ రికార్డులను రోహిత్ బ్రేక్ చేశాడు. కేన్ విలియమ్సన్ 2019 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో కెప్టెన్‌గా 578 పరుగులు చేశాడు. 2007 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో మహేల జయవర్ధనే కెప్టెన్‌గా 548 పరుగులు చేశాడు. రికీ పాంటింగ్ 2003 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో కెప్టెన్‌గా 539 పరుగులు చేయగా, 2019 మెగా టోర్నీలో ఫించ్ 507 పరుగులు చేశాడు. ఇప్పుడు వారి రికార్డులను బద్దలు కొట్టాడు హిట్ మ్యాన్. అంతే కాకుండా, వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌లలో అత్యధిక పరుగుల జాబితాలో శ్రీలంక గ్రేట్ కుమార సంగక్కరను రోహిత్ అధిగమించాడు. భారత ఆటగాడు సచిన్ టెండూల్కర్ 44 ఇన్నింగ్స్‌ల్లో 2278 పరుగులతో అగ్ర స్థానంలో ఉండగా, ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ 42 ఇన్నింగ్స్‌ల్లో 1743 పరుగులతో రెండవ స్థానంలో ఉన్నాడు. భారత కెప్టెన్ మొత్తం జాబితాలో నాలుగవ స్థానానికి చేరుకున్నాడు.

# ప్రపంచ కప్ ఆస్ట్రేలియాదే





**● భారత్ ఆశలకు గండి ● ఆరు వికెట్లతో ఆసీస్ విజయం ● బుషేన్ జోడీగా ఆసీస్‌ను గెలిపించిన హెడ్**
**● 137 పరుగులతో రాణించిన హెడ్ ● అర్ధ శతకం స్కోర్ చేసిన బుషేన్ ● కొంప ముంచిన రోహిత్ దూకుడు**
**● టీమిండియా 240 ఆలౌట్ ● ఆసీస్ ముందు ఈజీ టార్గెట్**



అహ్మదాబాద్ : ఎదురులేని ఆటతో వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్ ఫైనల్ చేరిన టీమిండియా అసలు సిసలు సమరంలో మాత్రం తడబడింది. మూడవ పర్యాయం ప్రపంచ కప్ గెలవాలన్న భారత్ ఆశలకు గండి పడింది. ఫైనల్ పోరులో ఆస్ట్రేలియా జట్టు ఇంకా ఏడు ఓవర్లు మిగిలి ఉండగానే ఆరు వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించి ఆరవ సారి ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. 241 పరుగుల లక్ష్యంతో తమ ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన ఆస్ట్రేలియా ఏడు ఓవర్లలో 41 పరుగుల స్కోర్ లోపు మూడు వికెట్లు కోల్పోయింది. డేవిడ్ వార్నర్ 7, మిచెల్ మార్ష్ 15, స్టీవ్ స్మిత్ 4 పరుగులకు అవుటయ్యారు. ఆ స్థితిలో ఓపెనర్ ట్రావిస్ హెడ్, ఐదవ నంబర్ బ్యాట్స్‌మన్ మార్నస్ లబుషేన్ తమ జట్టు ఇన్నింగ్స్‌ను పునర్నిర్మించారు. మరొక వికెట్ పడే అవకాశం ఇవ్వకుండా వారు ఆదిలో జాగ్రత్తగా బ్యాట్ చేశారు. లబుషేన్‌తో కలసి తమ జట్టును విజయ తీరానికి చేర్చడం ఖాయమన్న దశలో హెడ్ 137 పరుగులకు మహ్మద్ సిరాజ్ ఓవర్‌లో శుబ్‌మన్ గిల్ క్యాచ్‌కు అవుటయ్యాడు. అతని వికెట్ పతనం తరువాత వచ్చిన గ్లెన్ మాక్స్‌వెల్ రెండు పరుగులు చేసి విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. లబుషేన్ 58 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. వారిద్దరు నాలుగవ వికెట్‌కు అజేయంగా 194 పరుగుల జోడించారు. భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా రెండు వికెట్లు, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్ చెరి ఒక వికెట్ తీశారు. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ భారత్‌ను ముందు బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. అహ్మదాబాద్ పిచ్‌పై బ్యాటింగ్ ఒకింత కష్టమని భావించినా రాత్రి అయ్యేసరికి కురిసే మంచుపై నమ్మకంతో ముందు బౌలింగ్‌ను ఎంచుకున్నానని కమిన్స్ చెప్పాడు. అతని నమ్మకానికి తగినట్లుగానే ఫలితం వచ్చింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్న వికెట్‌పై భారత బ్యాటర్లు తేలిపోయారు. పిచ్ మందకొడిగా ఉండడంతో టీమిండియా బ్యాటర్లు తమ సహజ ఆట తీరును ప్రదర్శించలేకపోయారు. బంతి పిచ్ అయిన తరువాత నిదానంగా రావడం ప్రతికూలంగా మారింది. సూర్యకుమార్ యాదవ్ ఇలాగే అవుటయ్యాడు. అదే సమయంలో ఆసీస్ బౌలర్లు పిచ్ స్వభావానికి తగినట్లుగా బౌలింగ్ చేసి వికెట్లు పడగొట్టారు. విరాట్ కోహ్లీ (63 బంతుల్లో 4 ఫోర్లతో 53), కేఎల్ రాహుల్ (107 బంతుల్లో ఫోర్‌తో 66) హాఫ్ సెంచరీలతో రాణించగా. రోహిత్ శర్మ (31 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 47) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. దానితో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 240 పరుగుల స్కోర్‌కు కుప్పకూలింది. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ మూడు వికెట్లు తీయగా, ప్యాట్ కమిన్స్, జోష్ హజెల్‌వుడ్ చెరి రెండు వికెట్లు పడగొట్టారు. గ్లేన్ మ్యాక్స్‌వెల్, ఆడమ్ జంపా చెరి ఒక వికెట్ తీశారు.

**రోహిత్ చెలరేగినా :** ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్ దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (4) దారుణంగా విఫలమయ్యాడు. తనకు అచ్చివచ్చిన మైదానంలో ఫైనల్ ఒత్తిడి తట్టుకోలేకపోయాడు. మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో చెత్త షాట్‌తో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీతో కలసి రోహిత్ ధాటిగా ఆడే ప్రయత్నం చేశాడు. తనకే సాధ్యమైన ట్రేడ్ మార్క్ సిక్సర్లతో వేగంగా పరుగులు రాబట్టాడు. హాఫ్ సెంచరీకి చేరువైన రోహిత్ శర్మను గ్లేన్ మ్యాక్స్‌వెల్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. అనవసర షాట్‌తో రోహిత్ శర్మ (47) మూల్యం చెల్లించుకున్నాడు. ట్రావిస్ హెడ్ సూపర్ క్యాచ్‌కు వెనుదిరిగాడు. పరిస్థితులకు తగినట్లు బ్యాటింగ్ చేయకుండా దూకుడుగా ఆడే ప్రయత్నంలో రోహిత్ వికెట్ పారేసుకున్నాడు.

**దెబ్బ తీసిన కమిన్స్ :** ఆ వెంటనే శ్రేయస్ అయ్యర్ (4)ను ప్యాట్ కమిన్స్ బోల్తా కొట్టించాడు. దానితో టీమిండియా 81 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఆ పరిస్థితుల్లో రాహుల్‌తో కలసి విరాట్ కోహ్లీ ఇన్నింగ్స్‌ను ఆదుకునే ప్రయత్నం చేశాడు. పూర్తిగా డిఫెన్స్‌కే పరిమితమైన ఆ జోడీ క్విక్ సింగిల్స్, డబుల్స్‌తో ఇన్నింగ్స్ నిర్మించింది. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ 56 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 67 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో ప్రమాదకరంగా మారిన ఆ జోడీని కమిన్స్ విడదీసాడు. తెలివైన బంతితో విరాట్ కోహ్లీని బోల్తా కొట్టించాడు. స్లో షార్ట్ పిచ్ బాల్‌ను థర్డ్ మ్యాన్ దిశగా ఆడబోయిన విరాట్ కోహ్లీ బంతిని సరిగ్గా అంచనా వేయలేక వికెట్ల మీదకు ఆడుకున్నాడు. ఇన్‌సైడ్ ఎడ్జ్ అయిన బంతి కోహ్లీ వికెట్లను గిరాటేసింది.

రాహుల్ హాఫ్ సెంచరీ : ఆ పరిస్థితుల్లో లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం రవీంద్ర జడేజాను ప్రమోట్ చేసినా ఫలితం ఇవ్వలేదు. 22 బంతులు ఆడిన జడేజా (9) కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. జడేజా ఔటయ్యే ముందే రాహుల్ 86 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. క్రీజులోకి వచ్చిన సూర్యతో కలసి భారీ స్కోర్ చేస్తాడని భావించిన అభిమానులకు నిరాశే ఎదురైంది. స్టార్క్ బౌలింగ్‌లో రాహుల్ కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. ఆ తరువాత బ్యాటింగ్‌కు వచ్చిన మహమ్మద్ షమీ (6), జస్ప్రీత్ బుమ్రా (1) నిరాశ పరచడంతో సూర్యకుమార్ యాదవ్ ఒంటరి అయ్యాడు. కుల్దీప్ యాదవ్‌తో పోరాడిన సూర్య చివరకు నిర్లక్ష్యపు షాట్‌తో కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చిన సిరాజ్ (9 నాటౌట్) చివరి ఓవర్‌లో విలువైన బౌండరీ బాదాడు. ఆఖరి బంతికి క్విక్ డబుల్ తీసే ప్రయత్నంలో కుల్దీప్ యాదవ్ (10) రనౌట్ అయ్యాడు.



140 కోట్ల మంది మీ వెంటే ఉన్నారు.







# ఎల్.బి. నగర్‌లో దిగ్గజ పార్టీల ఢీ

ఉమ్మడి మలక్ పేట అసెంబ్లీ నియోజకవర్గం లోని కొన్ని ప్రాంతాలను విడదీసిన నేపథ్యంలో 2009లో కొత్తగా లాల్ బహదూర్ నగర్ (ఎల్.బి. నగర్) అసెంబ్లీ నియోజకవర్గం పునర్విభజనలో భాగంగా ఆవిర్భవించింది. రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ నియోజకవర్గంలో హోరాహోరీ పోరు జరుగుతోంది. ఎల్బీనగర్ లో ప్రధానంగా త్రిముఖ పోటీ నెలకొంది .ప్రధాన పార్టీలైన భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ ,బి.ఆర్.ఎస్ లు విజయం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. 2018 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విజయం సాధించారు. అనంతరం పాలక పక్షమైన బిఆర్ ఎస్ లో చేరారు. నియోజకవర్గంలో మంచి పట్టు ఉండడంతో గెలువు పై సంపూర్ణ , ఉన్నారు. బిజెపికి బలమైన నియోజకవర్గాలలో ఎల్బీనగర్ ఒకటి.

ఈ నియోజకవర్గంలో మొత్తం 11 డివిజన్లకు గాను జిహెచ్ఎంసి ఎన్నికల్లో పది డివిజన్ లో బిజెపి గెలుచుకున్నది. ఫలితంగానే ఈ పార్టీ కూడా ఎన్నికల్లో హాట్ ఫేవరేట్ గా మారింది. బిజెపి తరవున రంగారెడ్డి జిల్లా పార్టీ అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి బరిలోకి దిగారు. విజయం కోసం శ్రమిస్తున్న రు. అదేవిధంగా సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు పాలక పక్షం తరవున దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. కెసిఆర్ అమలు చేసిన పథకాలు, రెండుసార్లు ఎమ్మెల్యేగా తాను చేసిన అభివృాఎద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఆయన ఆధారపడ్డారు. బిజెపి కాంగ్రెస్ లకు చెందిన వారిని నియోజకవర్గంలో అనేక మందిని ఆయన ఆకర్షించడంలో విజయవంతమయ్యారు .గెలువుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆర్ధిక, అంగ బలం పరంగా, క్యాడర్ పరంగా, బలాలు కూడా పుష్కలం. మైనార్టీ ఓట్లు మరియు సెటిలర్ల ఓట్లపై సుధీర్ రెడ్డి ఎక్కువగా ఆధార పడ్డారు. నిజామాబాదులో రెండు సార్లు ఎంపీగా గెలిచిన మధు యాష్కి గౌడ్ ఎల్బీనగర్ లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నారు. వాస్తవానికి తన స్వగ్రామం కూడా ఇదే నియోజకవర్గంలోని హయత్ నగర్ కావడం విశేషం. ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్త అయినప్పటికీ ప్రస్తుతం కాంగ్రెస్ గాలి తన విజయానికి సహకరిస్తుంది అనే నమ్మకంతో ఉన్నారు.అదేవిధంగా సిట్టింగ్ ఎంపీ కూడా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కావడంతో మరో కలిసి వచ్చే అంశంగా భావిస్తున్నారు. టికెట్ కోసం ఆశించిన జక్కిడి ప్రభాకర్ రెడ్డి , మిద్దేలజితేందర్, ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కూడా మధు యాష్కి విజయం కోసం కృాఎషి చేస్తుండడం ప్లస్ పాయింట్ గా మారింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎల్బీనగర్ ను కోట్ల రూపాయలతో అభివృాఎద్ధి చేశారని ఆయన ఓటర్ల దృాఎష్టికి తెస్తున్నారు. మూడు ప్రధాన పార్టీలు కూడా నువ్వా నేనా అనే రీతిలో విజయం కోసం పోరాడుతుండడంతో అసెంబ్లీ సెగ్మెంట్ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.







అర్బన్ మరియు రూరల్ ప్రాంతాల తో కూడిన ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం లో త్రిముఖ పోటీ నెలకొంది. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం 2009లో మొట్టమొదటిసారిగా ఈ నియోజకవర్గంలో మార్పులు, చేర్పులు జరిగాయి. సవరించిన జాబితా ప్రకారం 2008లో 1,82,404 ఓటర్లు ఉన్న ఇబ్రహీంపట్నం తాజా పరిణామాల నేపథ్యంలో దాదావు 2.5 లక్షలకు చేరుకోవడం జరిగింది. 2001 లో 2,37,927 లెక్కల ప్రకారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 2,37,927 జనాభా ఉంది. ఇప్పుడు అది 3.20 లక్షలకు చేరుకున్నట్టు అంచనా. రాజకీయ పరిణతి

# ఇబ్రహీంపట్నం బాద్ షా ఎవరు?







అధికంగా ఉన్న ఇబ్రహీంపట్నం భారతీయ జనతా పార్టీ తరఫున గౌడ సామాజిక వర్గానికి చెందిన నోముల దయానంద గౌడ్ (ఇంజాపూర్) పోటీ చేస్తున్నారు. బీసీలు దాదావు 56 శాతం పైగా ఉండడంతో, తనకు సేవ చేసేందుకు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. చరాన్ని హోరెత్తిస్తున్నారు. మొత్తం ముగ్గురు అభ్యర్థుల్లో తాను ఒక్కడినే బీసీ సామాజిక వర్గానికి చెందిన వాడినని చెప్తున్నారు. బీసీ సీఎం నినాదం, ఎస్సీ వర్గీకరణ ,మతపరమైన రిజర్వేషన్లు రద్దు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలు తన విజయానికి దోహదపడతాయని గట్టి దీమాతో నోముల దయానంద గౌడ్ ఉన్నారు. కాంగ్రెస్ తరవున మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్ రెడ్డి రంగారెడ్డి పోటీ చేస్తున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలువు పై అంచనాలు ఉన్నాయి. అబ్దుల్లాపూర్మెట్, మంచాల, యాచారం , ఇబ్రహీంపట్నం మండలాలు కాంగ్రెస్ గుప్పిట ఉన్నాయని, ఈ విధంగా పెద్ద అంబర్పేట, తుర్క యాంజాల, ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలు కూడా కాంగ్రెస్ ఆధీనంలో ఉన్నాయని, వల్ల కాంగ్రెస్ పార్టీ విజయం ఏకపక్షం అనే ధీమాలో అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి ఉన్నారు. ఇప్పటికే ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి నాలుగోసారి తన అదృాఎష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 2009, 2014లో తెలుగుదేశం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2018 లో బి ఆర్ ఎస్ టికెట్ పై మూడోసారి గెలిచారు. గత 15 సంవత్సరాలలో తాను చేసిన అభివృాఎద్ధి సంక్షేమ కార్యక్రమాలు తన విజయానికి దోహదపడతాయని, ముఖ్యమంత్రి చర్మ్మా కూడా బిఆర్ఎస్ గెలువు దోహదపడుతుందని మంచి రెడ్డి కిషన్ రెడ్డి సూత్రీకరిస్తున్నారు. డబ్బులతో, దౌర్జన్యంలతో కాంగ్రెస్ గెలువు కోసం కుట్రలు చేస్తున్నారని మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇప్పటికే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ప్రచారం ముమ్మరం కావడంతో పోటీ హోరాహోరిగా మారింది.

ఉద్దండుల

# మేడ్చల్







రాష్ట్ర మంత్రి చామకూర మల్లారెడ్డి ప్రాతినిధ్యం నిర్వహిస్తున్న మేడ్చల్ నియోజకవర్గం 1952 లో ఏర్పడింది. ఓటర్ల సంఖ్య 4,32,202. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలతో కలగలిసిన మేడ్చల్ నియోజకవర్గంలో ఉన్నాయి. భారతీయ జనతా పార్టీ తరవున ఏనుగు సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరవున తోటకూర వజ్రేష్ యాదవ్ , బి ఆర్ ఎస్ తరవున మంత్రి మల్లారెడ్డి పోటీ చేస్తున్నారు. మూడు పార్టీల అభ్యర్థులు కూడా కోసం శ్రమిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరవున పోటీలో ఉన్న యాదవ్ బీసీ సామాజిక వర్గానికి చెందినవారు. 55 కు పైగా ఓట్లు ఉన్న నేపథ్యంలో తన గెలువు సునాయసమేనని ఆయన అంటున్నారు. ఇప్పటికే ఆయన ప్రజారాజ్యం పార్టీ నుంచి ఒకసారి ,టిడిపి నుంచి మరోసారి పోటీ చేసి ఓడిపోయారు. మూడోసారి అదృాఎష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. గతంలో విజయవంతమైన ప్రజా ప్రతినిధిగా పనిచేసిన కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారాన్ని పోరెత్తిస్తున్నారు. టికెట్ కోసం ప్రయత్నం చేసిన మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్ ,సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మద్దతు ఇస్తున్నారు. కాంగ్రెస్ పథకాలపై, పార్టీ విధానాలపై పెద్ద ఎత్తున ప్రజలకు వివరిస్తున్నారు. త్వరలో రాహుల్ గాంధీ సభ ఉండడంతో, దానిపైనే వజ్రేష్ యాదవ్ ఎక్కువగా ఆశలు పెట్టుకున్నారు. మల్లారెడ్డికి అన్ని హంగులు పుష్కలంగా ఉన్నాయి. ప్రచారాన్ని తనదైన శైలిలో హోరెత్తిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాలు కేసీఆర్ నాయకత్వం ఎమ్మెల్యేగా మంత్రిగా తాను చేసిన పనులపై ఆయన విస్తృాఎతంగా ప్రచారం చేస్తున్నారు .గెలువు పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. బిజెపి, కాంగ్రెస్ తనకు పోటి కాదని స్పష్టం చేశారు. 50 వేలకు పైగా మెజార్టీతో గెలుస్తానని ఆయన ప్రకటించారు. ఇదిలా ఉండగా భారతీయ జనతా పార్టీ తరవున ఏనుగు సుదర్శన్ రెడ్డి పోటీ చేస్తున్నారు. ఘట్కేసర్ మండలంలోని అవుషాపూర్ గ్రామానికి చెందిన సుదర్శన్ రెడ్డి ఘట్కేసర్ మండల పరిషత్ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ప్రజా ప్రతినిధిగా ప్రజలలో మంచి పట్టు సాధించారు. రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడిగా కూడా పనిచేస్తున్నారు. తనకే ప్రజలలో బలమైన మద్దతు ఉన్నదని, మేడ్చల్ నియోజకవర్గం లో తననే గెలువు వరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఇప్పటికే పార్టీ నేతలు మరియు శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ బిజెపికి ఓటు వేయాలని కోరుతున్నారు.

# మహేశ్వరంలో చతుర్ముఖ పోటీ

రాష్ట్రంలోని అత్యంత కీలకమైన నియోజకవర్గంలలో కూడా ఒకటి. ఈ నియోజకవర్గంలో విజయం కోసం నాలుగు పార్టీల అభ్యర్థులు పోరాడుతున్నారు. భారతీయ జనతా పార్టీ తరవున అందెల శ్రీరాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ తరవున కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, బి. ఆర్. ఎస్ తరవున మంత్రి మరియు సిట్టింగ్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తలపడుతున్నారు. మూడు పార్టీలు కూడా సమవుజ్జీలుగా మారడంతో గెలువు పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ పార్టీ తరవున పోటీ చేస్తున్న కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి గతంలో మేడ్చల్లో ఎమ్మెల్యేగా పనిచేశారు. తాజాగా మహేశ్వరం కి టికెట్ తెచ్చుకున్నారు. తొలుత ఆ పార్టీలో ముసలం ప్రారంభమైనప్పటికీ చివరి దశలో అంత సద్దుమణిగినట్టుగా కనిపిస్తుండడం విశేషం. కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఆశించిన బడంగ్ పేట మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి అలక వీడారు. కే ఎల్ ఆర్ కు మద్దతుగా నిలిచారు. టికెట్ ఆశించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి,చల్ల నరసింహారెడ్డి









కూడా మెట్టు దిగారు. సమష్టి కృాఎషితో గెలువు కోసం కృాఎషి చేస్తున్నారు. 50 వేలకు తగ్గకుండా మెజార్టీతో గెలవాలని కేఎల్ఆర్ వ్యూహంగా మారింది . కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకాలు, మైనార్టీ, ఓట్లు ఎస్సీ, ఎస్టీ, ఓట్లపై కూడా ఆయన ప్రత్యేకంగా దృాఎష్టి సారించారు. పార్టీ క్యాడర్ పై పూర్తి భారం మోపారు. మహేశ్వరం నియోజకవర్గం నుంచి బి ఆర్ ఎస్ పార్టీ తరవున మంత్రి సబితా ఇంద్రారెడ్డి పోటీ చేస్తున్నారు.. ఇదే నియోజకవర్గంలో ఆమె 2009లో పోటీ చేసి కాంగ్రెస్ టికెట్ పై గెలిచారు. అనంతరం మళ్లీ 2018లో కాంగ్రెస్ టికెట్ పైనే గెలవడం జరిగింది. అనంతరం ఆమె 2019లో బి. ఆర్ .ఎస్. లో చేరిపోయారు. మంత్రి హోదాలో అనేక అభివృాఎద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న పథకాలు తన విజయానికి సోపానాలు అవుతాయని అభిప్రాయంతో ఉన్నారు. ముఖ్యంగా ఈ నియోజకవర్గంలో గణనీయంగా ఉన్న మైనార్టీలు గంపగుత్తగా తమ పార్టీకి పోల్ అవుతాయని గట్టి నమ్మకంతో ఉన్నారు. ఇప్పటికే ఆమె కోట్లాది రూపాయలతో నియోజకవర్గంలో అభివృాఎద్ధి కార్యక్రమాలు చేపట్టారు. దాదావు 500 కోట్ల రూపాయలకు పైగా నిధులతో తాను చేసిన అభివృాఎద్ధిని చూసి ఓటేయాలని ఆమె కోరుతున్నారు. అన్ని నియోజకవర్గాలలో త్రిముఖ పోటీ జరుగుతుంటే, ఈ నియోజకవర్గంలో మాత్రం చతుర్ముఖ పోటీ నెలకొంది. బహుజన సమాజ్ పార్టీ తరవున బరిలోకి దిగిన సీనియర్ నేత కొత్త మనోహర్ రెడ్డి ప్రధాన పార్టీలకు దీటుగా ప్రచారం చేస్తున్నారు. 2009లో ఆయన టి ఆర్ ఎస్ అభ్యర్థిగా మహేశ్వరం నుంచి పోటీ చేసి 40 వేల ఓట్లు సాధించారు. ఈసారి బీఎస్పీ నుంచి పోటీ చేస్తున్న నేపథ్యంలో పోరు ఆసక్తికరంగా మారింది. మార్పు కోరుతున్న ఓటర్లంతా తనకే ఓటేస్తారని ఆయన ధీమాతో ఉన్నారు

# రాజేంద్రనగర్‌లో చతుర్ముఖ పోటీ









ఎన్నికల నేపథ్యంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పోటీ హోరాహోరీగా మారింది. బిజెపి, కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ తో పాటు మజ్లిస్ పార్టీ అభ్యర్థి కూడా రంగంలో ఉండడంతో చతుర్ముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీ తరవున మణికొండ మున్సిపల్ చైర్మన్ గా ఉన్న కస్తూరి నరేందర్, భారతీయ జనతా పార్టీ తరవున మైలార్ దేవులపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బి .ఆర్ .ఎస్. తరవున సిట్టింగ్ ఎమ్మెల్యే టి .ప్రకాష్ గౌడ్ పోటీ చేస్తున్నారు. మజ్లిస్ పార్టీ నుంచి కొత్త అభ్యర్థి స్వామి యాదవ్ రంగంలో ఉన్నారు. 2002 డిలిమిటేషన్ చట్టం ప్రకారం చేవెళ్ల నియోజకవర్గం నుంచి 2009లో రాజేంద్రనగర్ నియోజకవర్గం వేరు చేయబడింది. శివరాంపల్లి ,మైలార్దేవ్ పల్లి ,రాజేంద్రనగర్, అత్తాపూర్ నాలుగు మున్సిపల్ డివిజన్ లు ఇందులో ఉన్నాయి. గండిపేట ,శంషాబాద్ ,రాజేంద్రనగర్ మండలాలు కూడా ఇదే నియోజకవర్గ పరిధిలోకి వస్తాయి. పెద్ద నియోజకవర్గంలలో ఒకటైన రాజేంద్రనగర్ అసెంబ్లీ సెగ్మెంట్ లో 4,40,000 మంది ఓటర్లు ఉన్నారు. నాలుగోసారి తన అదృాఎష్టాన్ని పరీక్షించుకుంటున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ 2009, 2014లో టిడిపి తరవున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2018 లో బి ఆర్ ఎస్ తరవున మరోసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు .ఇప్పుడు నాలుగో సారి అదే పార్టీ టికెట్ పై బరిలోకి దిగారు. మైనార్టీలు అధికంగా ఉన్న నియోజకవర్గంలో తనకే ఎక్కువగా ఓట్లు పోల్ అవుతాయని ధీమా ఎమ్మెల్యే అంచనాగా ఉంది. 55 శాతం పైగా బీసీ ఓటర్లు ఉన్నారని, మెజార్టీ ఓట్లు తనకే వస్తాయని ధీమాతో ఆయన ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కేసీఆర్ నాయకత్వం, బిజెపి, కాంగ్రెస్ బలహీనతలు తనకు పెట్టని కోటగా మారుతాయి అని భావిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ ఈసారి కొత్త అభ్యర్థిని రంగంలోకి దింపింది. మైలార్ దేవులపల్లికి చెందిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ తరవున పోటీ చేస్తున్నరు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలపైనే ఎక్కువగా ఆ పార్టీ ఆధారపడి ఉంది. ఈ పథకాలనే గత రెండు సంవత్సరాలుగా గడపగడపకు బిజెపి పేరుతో ఇంటింటికి ప్రచారం చేస్తున్నారు. టికెట్ కోసం దరఖాస్తు చేస్తున్న చేసుకున్న వారంతా ఐకమత్యంతో కలిసి పోయారు. ఇటీవల ప్రధానమంత్రి మరియు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించిన బీసీ సీఎం మరియు ఎస్సీ వర్గీకరణ వంటి అనేక అంశాలు బిజెపి విజయానికి దోహదం చేస్తాయి అనే ధీమాలో అభ్యర్థి ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ తరవున పోటీ చేస్తున్న కస్తూరి నరేందర్ ప్రస్తుతం తెలంగాణలో ఏకైక కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ఆరు పథకాల గ్యారెంటీ, పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలు, ప్రజాప్రతినిగా తాను చేస్తున్న కార్యక్రమాలు విజయానికి దోహద పడతాయి అనే ధీమాతో ఆయన ఉన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలపై నియోజకవర్గం అంతటా ప్రజలలో ప్రచారం చేశారు .ఎన్నికల ప్రచారంలో వాటిని కూడా బలంగా వినియోగిస్తున్నారు. ఇప్పటికే పార్టీలో అసంతృాఎప్తిని లేకుండా చేసుకున్న నరేందర్ ప్రచారంపై పూర్తి దృాఎష్టిని కేంద్రీకరించారు .గెలువు పై సంపూర్ణ ధీమాతో ఉన్నారు. మజ్లిస్ పార్టీపై పోటీ చేస్తున్న స్వామి యాదవ్ మొట్టమొదటిసారిగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దిగారు. మజిస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అవకాశం ఇవ్వడంతో ఆయన ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. మైనార్టీ వర్గాల ఓట్లు దాదావు 50 వేలకు పైగా ఉన్నాయని అంచనా. ఫలితంగానే హిందూ అభ్యర్థి కావడంతో రెండు మతాల ఓట్లు కూడా పోల్ అవుతాయని అంచనా ఆ పార్టీలో ఉంది. బరిలోకి దిగిన స్వామి యాదవ్ నియోజకవర్గములో ప్రచారాన్ని ముమ్మరం చేశారు.



# అసలు, సిసలైన హారర్ అనుభూతిని కలిగించే పిండం

హారర్ జానర్ చిత్రాల పట్ల ప్రేక్షకుల్లో ఎప్పుడూ మంచి ఆసక్తి ఉంటుంది. అయితే మన దగ్గర పూర్తి స్థాయి హారర్ చిత్రాలు రావడం చాలా అరుదు. కొన్ని చిత్రాలలో రొమాంటిక్ లేదా కామెడీ ట్రాక్ల వల్ల హారర్ మోతాదు తగ్గిపోతుంది. అలాంటి ట్రాక్ల జోలికి పోకుండా, కేవలం ప్రేక్షకులను భయపెట్టడమే లక్ష్యంగా తెలుగులో అసలుసిసలైన హారర్ చిత్రం రాబోతోంది. ప్రముఖ హీరో శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్పై యశ్వంత్ దగ్గుమాటి ఈ చిత్రాన్ని నిర్మించారు. త్వరలోనే ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకులకు అసలైన హారర్ అనుభూతిని అందించడానికి రాబోతుంది. తాజాగా 'పిండం' సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెన్సార్ సభ్యులు ఈ మూవీని చూసి థ్రిల్ అయ్యారు. హైదరాబాద్ లో డిసెంబర్ 7వ తేదీన 'పిండం' ప్రీ రిలీజ్ వేడుకకు చిత్ర బృందంతో పాటు సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు హాజరు కాబోతున్నారు.

# ఒకే ఫ్రేమ్‌లో నాని, సల్మాన్‌ఖాన్



నేచురల్ స్టార్ నాని తన చిత్రం 'హాయ్ నాన్న'ని టీమ్‌తో కలిసి జోరుగా ప్రమోట్ చేస్తున్నారు. శౌర్యువ్ దర్శకత్వంలో మృణాల్ ఠాకూర్ కథానాయికగా వైర ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మించిన ఈ చిత్రం డిసెంబర్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ షోలో స్టార్ స్పోర్ట్స్ తెలుగులో కనిపించారు నాని. స్టార్ స్పోర్ట్స్ హిందీ ఛానెల్‌లో కనిపించిన బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ను కలిశారు. ఇద్దరు స్టార్లను ఒకే ఫ్రేమ్‌లో చూడటం అభిమానులకు ఆనందాన్ని ఇచ్చింది. ఇటీవలే, హాయ్ నాన్న టీమ్ షేర్ చేసిన ఫోటో, వీడియోలో రాజకీయ నాయకుడిగా కనిపించారు నాని. 'హాయ్ నాన్న' ప్రచారంలో భాగంగా తన పొలిటికల్ పార్టీ మేనిఫెస్టోను ఆయన అనౌన్స్ చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అందరూ ఈ ఆలోచనను మెచ్చుకున్నారు.

# దుబాయ్‌లో యానిమల్ అర్జన్ వైలీ సాంగ్




మోస్ట్ అవైటెడ్ మూవీ 'యానిమల్' స్టార్ కాస్ట్ దుబాయ్లోని ఐకానిక్ గ్లోబల్ విలేజ్లో సందడి చేసింది. రణబీర్ కపూర్, బాబీ డియోల్ సమక్షంలో 'అర్జన్ వైలీ' పాట గ్లోబల్ విలేజ్ వేదికగా గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. 'అర్జన్ వైలీ' పాటతో గ్లోబల్ విలేజ్ మార్మోగింది. డ్యాన్సర్లు, పెద్ద ఎత్తుకున్న హాజరైన అభిమానులతో ఈ వేడుక కన్నుల పండగగా జరిగింది. 'అర్జన్ వైలీ' పాటకు స్టార్ కాస్ట్, అభిమానుల చేసిన డ్యాన్స్ వైరల్‌గా మారింది. అభి మానులు సెల్ఫీలు తీసుకుంటూ, అద్భుతమైన స్టార్ కాస్ట్ ఇంటరాక్షన్‌తో ఈ వేడుక అట్టహాసంగా సాగింది. గ్లోబల్ విలేజ్లో జరిగిన పాట ఆవిష్కరణ స్టార్ పవర్, మ్యూజికల్ మ్యాజిక్ ని మిళితం చేసింది.



# అంగరంగ వైభవంగా సంతోషం ఓటీటీ అవార్డులు

తెలుగునాట సినీ వార పత్రికల్లో సంతోషం రూటే సెపరేట్.. ఓ సాధారణ జర్నలిస్ట్ స్థాయిలో జీవితాన్ని ప్రారంభించిన సురేష్ కొండేటి అంచెలంచెలుగా ఎదిగి సంతోషం పేరుతో సినిమా పత్రికను స్థాపించి సంచలనం సృష్టించారు. 2002లో సినీ అతిరథుల సమక్షంలో ప్రారంభమైన సంతోషం దిన దిన ప్రవర్ధమానంగా వెలుగొందుతూ నేటికీ తనదెన ప్రత్యేకతను చాటుకుంటూ దూసుకు పోతోంది. తనను ఇంతటి స్థాయికి చేర్చిన సినీ పరిశ్రమ రుణం తీర్చుకోవాలనే ఉద్దేశంతో సంతోషం సినీ అవార్డ్స్ను ప్రవేశపెట్టారు సురేష్ కొండేటి. గత 21 సంవత్సరాలుగా అప్రతిహతంగా ఈ వేడుక కొనసాగుతూనే ఉంది. తాజాగా 22వ సంతోషం అవార్డ్సు వేడుకను డిసెంబర్ 2వ తేదీన గోవాలో భారీగా నిర్వహించటానికి ఏర్పాట్లు చేస్తున్నారు సురేష్ కొండేటి. అలాగే ఓటీటీ పేరుతో థియేటర్స్కు ప్రత్యామ్నాయంగా ప్రేక్షకుడి ఇంటికే వచ్చేసిన వినోదాన్ని కూడా సత్కరించి, ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత సంవత్సరం సంతోషం'ఓటీటీ అవార్డ్స్ పేరుతో ఓటీటీలో విడుదలయ్యే చిత్రాలకు సైతం అవార్డులు ఇవ్వడం మొదలు పెట్టారు సురేష్ కొండేటి. ప్రపంచ సినీ చరిత్రలో ఇదో తొలి అడుగు అని చెప్పాలి. తాజాగా సంతోషం 'ఓటీటీ అవార్డ్స్ రెండో సంవత్సర వేడుకల్ని శనివారం హైదరాబాద్లోని పార్క్హయత్లో సినీ ప్రముఖుల మధ్య ఘనంగా నిర్వహించారు.

# కోట బొమ్మాళి పీఎస్ సెన్సార్ పూర్తి



రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్లో అర్జున ఫల్గుణ ఫేమ్ తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం కోట బొమ్మాళి పీఎస్. శ్రీకాంత్, వరలక్ష్మి శరత్ కుమార్ కీలకపాత్రలలో నటించిన ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ 2 బ్యానర్పై బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని నవంబర్ 24న గ్రాండ్గా థియేటర్లలో విడుదలయ్యేందుకు ముస్తాబైంది. ఈ సినిమాను సెన్సార్ చేసిన అధికారులు యు/ఎ సర్టిఫికేట్తో పాటు.. ఉత్కంఠను కలిగించే కథనంతో వస్తున్న ఈ సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నందుకు చిత్రయూనిట్ను అభినందించారు. ఇప్పటి వరకు ఈ సినిమాకు సంబంధించి విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై భారీగా అంచనాలను పెంచేయగా.. సెన్సార్ అధికారులు కూడా సినిమాపై ప్రశంసలు కురిపించడంతో చిత్రబృందం సినిమా సక్సెస్పై ధీమాగా ఉంది.

# సౌండ్ పార్టీలో నా పాత్ర క్రికెట్ టీమ్‌లో ధోనిలా ఉంటుంది



ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం-1గా రూపొందిన చిత్రం 'సౌండ్ పార్టీ'. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. జయ శంకర్ సమర్పణలో సంజయ్ శేరి దర్శకత్వం వహించారు. రవి పొలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ అంచనాలు పెంచిన ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా ఈనెల 24న గ్రాండ్ గా థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్ర హీరోయిన్ హ్రితిక శ్రీనివాస్ మీడియా మిత్రులతో ముచ్చటించారు. సీనియర్ నటి ఆమని మా అత్త అవటంతో చిన్నప్పుడు నుంచి సినిమాలపై ఆసక్తి ఉండేది. చైల్డ్ ఆర్టిస్ట్ గా కొన్ని సినిమాల్లో కూడా నటించాను. హీరోయిన్ గా తెలుగులో నాకు ఇది రెండో సినిమా. అల్లంత దూరాన తర్వాత నటించిన చిత్రమిది. సంజయ్ కథ చెప్పినప్పుడు ఎక్సైటింగ్ గా అనిపించింది. ఇది ఒక కంప్లీట్ ఫన్ ఎంటర్టైనర్. కామెడీ తోపాటు కంటెంట్ కూడా ఉంది. ప్రేక్షకులు కచ్చితంగా ఎంటర్ టైన్ అవుతారని నమ్మకం ఉంది. ఇందులో నేను సిరి అనే పాత్రలో నటించాను. సిరి చాలా తెలివైన అమ్మాయి. నా పాత్ర సినిమాలో చాలా ఇంపార్టెంట్ గా ఉంటుంది. క్రికెట్ టీం లో ధోనీలా నా పాత్ర ఉంటుందని డైరెక్టర్ అంటుంటారు. సినిమా క్లైమాక్స్ లో ఎవరూ ఊహించని ట్విస్ట్ ఇస్తాను. లాస్ట్ లో వచ్చి ధోని ఎలా సిక్స్ లు కొడతారో అలా నా పాత్ర ఉంటుందని.. అలా అంటారు. సీరియస్ క్యారెక్టర్ అయినా సిచువేషన్ మాత్రం చాలా కామెడీగా ఉంటుంది. బిట్ కాయిన్ వాల్యూను చూపించారు. సన్నీకి టెలివిజన్ లో చాలా ఎక్స్పీరియన్స్ ఉంది.

# మాధవే మధుసూదన ఫ్యామిలీ ఆడియెన్స్ అంతా కలిసి ఎంజాయ్ చేస్తారు



తేజ్ బొమ్మదేవర, రిషికి లొక్రే జంటగా నటించిన సినిమా మాధవే మధుసూదన. ఈ చిత్రాన్ని సాయి రత్న క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తూ దర్శకత్వం వహించారు బొమ్మదేవర రామచంద్ర రావు. ఈ మూవీని బొమ్మదేవర శ్రీదేవి సమర్పిస్తున్నారు. ఈ నెల 24 మాధవే మధుసూదన సినిమా థియేటర్స్ ద్వారా గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యాక్టర్ సుమన్ మాట్లాడుతూ - మాధవే మధుసూదన సినిమాను దర్శకుడు బొమ్మదేవర రామచంద్ర రావు చాలా క్లారిటీగా రూపొందించారు. ఆయనకు చాలా అనుభవం ఉంది. ఎంతోమంది దర్శకులను చూశారు. ప్రతి సీన్ తెరకెక్కించేప్పుడు బొమ్మదేవర రామచంద్రరావు అనుభవం నాకు కనిపించింది. కెమెరామెన్ వాసు ప్రతి ఫ్రేమ్ ను చక్కగా పిక్చరైజ్ చేశారు. ఏ సినిమా బాగా రావాలన్నా డైరెక్టర్, స్టోరి, టెక్నీషియన్స్ కీలకం. ఈ సినిమాకు ఆ టీమ్ బాగా కుదిరింది. ఆర్టిస్టులు కూడా కొత్త వాళ్లు అయినప్పటికీ బాగా ప్రిపేర్ అయి నటించారు. ఈ సినిమాతో బొమ్మదేవర రామచంద్రరావు తన కొడుకు తేజ్ ను హీరోగా పరిచయం చేస్తున్నాడు. అతను మంచి హీరో అవుతాడు. డ్యాన్సులు, ఫైట్స్, ఎమోషన్, కామెడీ అన్ని ఎలిమెంట్స్ బాగా పర్ ఫార్మ్ చేస్తున్నాడు. అతనికి మీ అందరి బ్లెస్సింగ్స్ కావాలి. హీరో తేజ్ వర్క్ షాప్స్ చేసి తన క్యారెక్టర్ లోని మ్యానరిజమ్స్, డైలాగ్స్ ఇంప్రెసివ్ గా చెప్పాడు. ఫాదర్ డైరెక్ట్ చేస్తున్నాడు అని కాకుండా ఒక డైరెక్టర్ దగ్గర వర్క్ చేస్తున్నట్లు ఎన్ని కరెక్షన్స్ చెప్పినా తేజ్ చేశాడు. హీరోయిన్ పర్ ఫార్మెన్స్ కూడా ఆకట్టుకుంటుంది. రామచంద్రరావు గారు మిగతా హీరోలతో కూడా సినిమాలు చేయాలి. వికాస్ చేసిన పాటలు చాలా బాగుంటాయి.



# 24న ది ట్రయల్ ట్రైలర్ లాంచ్

స్పందన పల్లి, యుగ్ రామ్, వంశీ కోటు లీడ్ రోల్స్ లో నటిస్తున్న సినిమా ది ట్రయల్. ఈ సినిమాను ఎస్ఎస్ ఫిలింస్, కామన్ మ్యాన్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ది ట్రయల్ చిత్రాన్ని టాలీవుడ్ ఫస్ట్ ఇంటరాగేటివ్ ఫిల్మ్ గా దర్శకుడు రామ్ గన్ని రూపొందించారు. స్మృతి సాగి, శ్రీనివాస నాయుడు కిల్లాడ నిర్మించారు. సుదర్శన్ రెడ్డి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. ఇప్పటిదాకా తెలుగు తెరపై చూడని కంప్లీట్ ఇంటరాగేటివ్ కథతో ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతున్న ది ట్రయల్ సినిమాను ఈ నెల 24న థియేటర్స్ ద్వారా గ్రాండ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఇవాళ చిత్ర ట్రైలర్ ను హీరో శ్రీ విష్ణు విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో శ్రీవిష్ణు మాట్లాడుతూ - ది ట్రయల్ మూవీ ట్రైలర్ చూశాను. చాలా ఇంట్రెస్టింగ్ గా, ఎంగేజింగ్ గా ఉంది. థ్రిల్లర్ జానర్ సినిమా ఇది. డైరెక్టర్ రామ్ బాగా కథను డీల్ చేశారని ట్రైలర్ తో తెలుస్తోంది. ఈ నెల 24న సినిమా థియేటర్స్ లోకి వస్తోంది. ది ట్రయల్ మీ అందరికీ తప్పకుండా నచ్చుతుందని ఆశిస్తున్నాను. టీమ్ అందరికీ ఈ సినిమా మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను. ది ట్రయల్ చిత్ర బృందానికి నా బెస్ట్ విశెస్ చెబుతున్నా అని అన్నారు. ది ట్రయల్ ట్రైలర్ ఎలా ఉందో చూస్తే...సబ్ ఇన్ స్పెక్టర్ మిసెస్ రూప, ఆమె భర్త అజయ్ వాళ్ళ మొదటి మేరేజ్ ఆనివర్సరీ ఒక అపార్ట్మెంట్ మెడపైన ఏకాంతంగా జరువుకుంటున్నప్పుడు అనుకోని సమయంలో అజయ్ కాలు జారి బిల్డింగ్ పై నుంచి పడి చనిపోతాడు.

# బ్రీత్ డిసెంబర్ 2న విడుదల



నందమూరి జయకృష్ణ బసవతారకం రామ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం 1గా తన కుమారుడు చైతన్య కృష్ణని హీరో గా పరిచయం చేస్తూ నిర్మిస్తున్న సీట్ ఎడ్జ్ ఎమోషనల్ థ్రిల్లర్ 'బ్రీత్'. వైద్యో నారాయణో హరి అనేది ట్యాగ్ లైన్. ఈ చిత్రానికి వంశీకృష్ణ ఆకెళ్ళ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'బ్రీత్' ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.

తాజాగా మేకర్స్ 'బ్రీత్' విడుదల తేదిని అనౌన్స్ చేశారు. డిసెంబర్ 2న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఇటివలే విడుదలైన ఈ చిత్రం ట్రైలర్ కు టెర్రిఫిక్ రెస్పాన్స్ వచ్చింది. సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ సినిమా పై చాలా క్యురియాసిటీ పెంచింది. చైతన్యకృష్ణ ఇంటెన్స్ అండ్ డైనమిక్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకున్నారు. మార్క్ కె రాబిన్ అందించిన నేపథ్య సంగీతం చాలా ఎక్సయిటింగ్ గా వుంది. రాకేష్ హోసమణి విజువల్స్ థ్రిల్లింగ్ మూడ్ ని మరింత ఎలివేట్ చేశాయి. బి. నాగేశ్వర్ రెడ్డి ఎడిటింగ్ క్రిస్ప్ అండ్ షార్ప్ వుంది. బసవతారక రామ క్రియేషన్స్ నిర్మాణ విలువలు టాప్ క్లాస్ లో ఆకట్టుకున్నాయి.



# డిసెంబర్ 1న కాలింగ్ సహస్ర

బుల్లి తెర ప్రేక్షకులను అలరించి తిరుగులేని ఇమేజ్ను సంపాదించుకున్న సుడిగాలి సుధీర్ ఇప్పుడు సిల్వర్ స్క్రీన్పై కూడా ఆడియెన్స్ను మెప్పిస్తున్నారు. సుధీర్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం కాలింగ్ సహస్ర. షాడో మీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వంలో విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సుధీర్ సరసన డాలీషా హీరోయిన్గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 1న గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా.. చిత్ర నిర్మాతలు విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరి మాట్లాడుతూ కాలింగ్ సహస్ర ఔట్ పుట్ బాగా వచ్చింది. సినిమాపై మంచి ఎక్స్పెక్టేషన్స్ ఉన్నాయి. రీసెంట్గా రిలీజ్ చేసిన రెండు పాటలు, టీజర్కు ఎక్స్ట్రార్డినరీ రెస్పాన్స్ను రాబట్టుకున్నాయి. డిసెంబర్ 1న వరల్డ్ వైడ్గా ఈ చిత్రాన్ని గ్రాండ్ లెవల్లో రిలీజ్ చేస్తున్నాం. డైరెక్టర్ అరుణ్ సినిమాను తెరకెక్కించిన తీరు సర్ప్రైజింగ్గా అనిపించింది. సుధీర్గారికి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందరినీ అంచనాలను మించేలా సుధీర్ను సరికొత్త కోణంలో ప్రెజంట్ చేసేలా కాలింగ్ సహస్ర లో ఆయన క్యారెక్టర్ ఉంటుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.